సూర్య
చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా
శనివారం | 27 జనవరి 2024 | పేజీలు 8

రామిరెడ్డిపల్లిలో...

# కోడెగిత్తల జోరు

జల్లికట్టు అంటే ఉమ్మడి చిత్తూరు జిల్లాలో చంద్రగిరి నియోజకవర్గం ఫేమస్. చంద్రగిరి నియోజకవర్గంలో జరిగే జల్లికట్టును తిలకించడానికి ఇతర రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు రావడం ఆనవాయితీ.. పోలీసులు జల్లికట్టును నిర్వహించకూడదని చెప్పినప్పటికీ ఇక్కడ జల్లికట్టును నిర్వహిస్తారు. చంద్రగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో జల్లికట్టును ఘనంగా నిర్వహించడం ఇక్కడ ఫేమస్..

- రంకేసిన కోడిగిత్త.... యువత బేజారు
- ఘనంగా జల్లికట్టు సంబరాలు
- కొడెగిత్త జోరుకు బోల్తా పడిన యువత
- పలువురి యువకులకు గాయాలు
- పరుష పందేలను ప్రారంభించిన తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి
- పెద్ద ఎత్తున తరలి వచ్చిన యువత

02 బ అ్లో

చంద్రగిరి, మేజర్‌న్యూస్

సంప్రదాయాలను గౌరవిస్తూ జల్లికట్టు నిరూపిస్తున్నామని స్థానికులు తెలుపుతుంటారు. చంద్రగిరి మండలం రామిరెడ్డి పల్లిలో శుక్రవారం ఉత్సాహం ఉప్పొంగింది. పశువుల జాతర సంబరాలు అంబరాన్నంటాయి. గ్రామంలో ఈ వేడుకలు ఏటా ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.. ముఖ్య అతిథిగా విచ్చేసిన తుడా ఛైర్మెన్, చంద్రగిరి వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పశువుల జోరుకు యువకులు బేజారు పడగా అనేక మంది యువకులకు గాయాలైయ్యాయిపశువుల కొమ్ములను అందంగా అలంకరించి వాటి కొమ్ములకు చెక్కపలకలు, టవళ్ళు, ఇతర బహుమతులు కట్టారు.



శ్రీకాళహస్తి రాజీవ్ నగర్ ఆర్ఐ

# భాస్కర్ రూటే సపరేటు

**కాళ్లు పట్టుకున్న కనికరించని ఆర్ఐ, ధనార్జనే ధ్యేయం**

తొట్టంబేడు, మేజర్‌న్యూస్



నా ఇల్లు కూలిస్తే ప్రాణాలు తీసుకుంటా బాబు: తొట్టంబేడు మండలంలోని కొత్త కండిక గ్రామానికి చెందిన ఏం బాబు ఇతను దళితుడు గత 20 సంవత్సరాలుగా గుడిసివేసుకుని కాపురం ఉంటున్నాడు బడా బాబుల కనసన్నల్లో విధులు నిర్వహిస్తున్న ఆర్ఐ బాబు ఇల్లు కూల్చడానికి ప్రయత్నించాడు. దీంతో నిలువ నీడ లేక గుండెలు బాదుకున్నాడు నా ఇల్లు కులిస్తే నాకు చావే శరణ్యమని వాపోయాడు. కాళ్లు పట్టుకున్న కనికరించనీ ఆర్ఐ వాళ్లని చివాట్లు పెట్టి వెళ్లిపోయాడు.

మిగతా 02 ▸▸

## ఐఆర్ఎంలో ఆదివారం ప్రణీత సందడి

**కుప్పం, మేజర్ న్యూస్ :**ఐఆర్ఎం కళాశాలలో ఆదివారం కాలేజ్ డే సందర్భముగా సినీనటి ప్రణీత సందడి చేయనున్నారని కళాశాల చైర్మన్ బి.యం.దయానిధి తెలియజేసారు. ప్రముఖ టాప్ హీరో యిన్ ప్రణీత కన్నడ, తమిళ, తెలుగు భాషల సినిమాలలో పేరు ప్ర్ కృతలు గడించారు. కళాశాల కాలేజ్ డే సందర్భముగా ఆదివారం ఉదయం 10 గంటల నుండీ సాయంత్రం 4 గంటల వరుకు ఈ నటి విద్యార్ధిని, విద్యార్ధులతో కలిసి ప్యాషన్ షోలో పాల్గొనీ మిస్టర్ కుప్పం, మిస్ కుప్పంను ఎంపిక చేసి బహుమతులు ప్రధానం చేయ నున్నారని కళాశాల అకాడమీక్ డైరక్టర్ డా, వై మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మీ ెలియజేసారు.



# ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

తిరుపతి - మేజర్ న్యూస్




గౌరవ వందనం చేస్తున్న కలెక్టర్ , ఎస్పీ తదితరులు

స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో శుక్రవారం 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగుర వేసి సెల్యూట్, జాతీయ గీతాలాపన చేశారు.గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ఎందరో మేధావులు, త్యాగధనుల కృషి ఫలితమే మనకు 1950 జనవరి 26 న అతి పెద్ద రాజ్యాంగం ఏర్పడిందన్నారు. అప్పటి నుంచీ ప్రతీ ఏటా ఈరోజున మనం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితో సమిష్టిగా పని చేసి ప్రజలకు మెరుగైన సేవలుఅందిద్దామని పిలుపునిచ్చారు .అనంతం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి కలసి ఓపెన్ టాప్ వాహనంలో పోలీస్ పెరేడ్ మైదానం సందర్శించి , పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ప్రభుత్వ అభివృద్ధి పథకాలను తెలిపే శకటాల ప్రదర్శన: గృహ నిర్మాణ శాఖ , వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, దేవదాయ శాఖ, ప్రజా పంపిణీ, పోలీస్ దిశా, పట్రోల్, ఫాల్కన్ వాహనాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



కలెక్టర్‌కు స్వాగతం పలుకుతున్న దృశ్యం



స్టాల్స్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ



పరీక్షలు చేయించుకుంటున్న ఎస్పీ పరమేశ్వ ర రెడ్డి

## రైతు హామీలు ఏమయ్యాయి మోడి

అఖిల భారత సంయుక్త కిసాన్ మోర్చా

వివరాలు 3లో

నేడు తిరుపతికి

## పీసీసీ చీఫ్ షర్మిల రాక

ఉమ్మడి చిత్తూరు జిల్లా సమావేశాన్ని విజయవంతం చేయండి :

గౌడ పేరం చిట్టిబాబు పిలుపు



వివరాలు 2లో



మొదటిపేజీతరువాయి....

## ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

శకటాలలోమొదటి బహుమతి విద్యాశాఖ రెండవ బహుమతి గృహ నిర్మాణ శాఖ కైవసం చేసుకున్నాయి.స్వాతంత్ర సమరయోధులు స్వర్గీయ రాఘవ రాజు రామలింగరాజు తనయుడు రాధాకృష్ణం రాజు వారిని ఘనంగా సన్మానించారు.పోలీసు జాగిలాల ప్రదర్శన సబికులను ఆకట్టుకున్నది .బాల భవన్ విద్యార్థులు- విశాల విశ్వంలో, సేవ్ అవర్ సోల్ ఏర్పేడు మండలం విద్యార్థులు వందేమాతరం జయహెూ , ఎస్వీ డబ్ల్యు కళాశాల విద్యార్థులు మూకాభినయం, ఎస్ జి ఎస్ హై స్కూల్ ఓంకారమే వేదమై, బాల భవన్ విద్యార్థులు భరతమాత కన్నబిడ్డలం ప్రదర్శనలు ప్రజలను ఆకట్టుకోగా మొదటి బహుమతి సేవ్ అవర్ సోల్, రెండవ బహుమతి మూకాభినయానికి దక్కాయి. మిగిలిన సాంస్కృతిక కళారూపాలకు కన్సోలేషన్ బహుమతులను అందించి సన్మానించారు.ప్రతిభ కనబరిచిన జిల్లా అధికారులకు, ఉద్యోగులకు, పోలీస్ అధికారులకు సిబ్బంది 330 మందికి ప్రశంస పత్రాలను, పోలీస్ మెడల్స్ ను అందించారు.వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, నగరపాలక కమిషనర్ హరిత, ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి , డి ఆర్ ఓ పెంచల కిషోర్ , తిరుపతి ఆర్ డి ఓ నిశాంత్ రెడ్డి , లతో కలిసి పరిశీలించారు.పోలీస్ దిశా, డి ఆర్ డి ఏ, మెప్మా ఆహా క్యాంటీన్ , వైద్య ఆరోగ్యం, వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, అటవీ శాఖ, ఏపీఎంఐపి, పశుసంవర్ధక శాఖ, మత్స్యశాఖ, టూరిజం, స్టాళ్లను పరిశీలించి గ్రామీణ అభివృద్ధి సంస్థ, తిరుపతి జిల్లాకు సంబంధించిన 6651 స్వయం సహాయక సంఘాల లోని 41776 మంది సంఘ సభ్యులకు బ్యాంకు లింకేజీ , శ్రీనిధి, ఉన్నతి పథకాల లబ్బిదారులకు రూ. 342.28 కోట్లు, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా మహిళా సంఘాలకు రూ.2.72 కోట్ల రుణాలను మెగా చెక్కు లను పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో జిల్లా ప్రజలు, పాఠశాలల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, సీనియర్ సిటిజెన్లు పాల్గొన్నారు.వ్యాఖ్యాతగా వ్యవహరించిన కృష్ణవేణి గారికి జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాన్ని అందించారు. ల్లా రెవెన్యూ అధికారి వందన సమర్పణ చేపట్టారు.కార్యక్రమాల అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులకు తేనేటి విందును కల్పించి , అధికారులను అభినందించారు.

# రామిరెడ్డిపల్లిలో...కోడిగిత్తల జోరు....

మొదటిపేజీతరువాయి....



పశువుల కొమ్ములకు ఉన్న బహుమతులను చేజిక్కించుకొనేందుకు వేలాదిమంది ఇతర గ్రామాల నుంచి యువకులు పెద్దసంఖ్యలో హజరైయ్యారు. పండుగను తిలకించేందు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు వచ్చారు. చూట్టు ప్రకల గ్రామాల నుంచి రామిరెడ్డి పల్లి గ్రామస్తులు పెద్ద ఎత్తున పశువులను తీసుకువచ్చారు. పశువులను ముస్తాబు చేసిన తర్వాత ఉత్సహంగా గ్రామ యువకులు పశువులను యువకులపై వదలిపెట్టారు. పశువులను నిలువరించేందుకు యువకులు కొంత ఇబ్బంది పడ్డారు. ఈతరుణంలో పలువురి యువకులకు గాయాలైయ్యాయి. కొంతమంది పశువులను నిలువరించి, వాటి కొమ్ములకు ఉన్న బహుమతులను చేజిక్కించుకొని విజయ గర్వంతో కేరింతలు కొట్టారు. కొన్ని పశువులు తప్పించుకొని పరుగులు పెట్టడంతో పశువుల యాజమానులు కేరింతలు కొటుతూ విజయ గరర్వంతో పశువులకు జేజేలు చెప్పారు.

**పశువుల కొమ్మును వంచి....**రంగంపేటలో జల్లికట్టు సందర్భంగా వచ్చిన పశువులను నిలువరించేందుకు పలువురు యువకులు విశ్వ ప్రయత్నం చేశారు. పశువులకు కొమ్ములకు ఉన్న బహుమతులను చేజిక్కించుకోవాలని ఉత్సాహంతో పశువులను నిలువరించి వాటి కొమ్ములకు ఉన్న విలువైన బహుమతులను లాక్కునే ప్రయత్నం చేశారు. అనేక పశువులు యువకులను తోసుకుంటూ ముందుకు పరుగులు పెట్టగా యువకులు సైతం పశువులను వదలకుండా వాటి వెంట పరుగులు తీస్తూ కొన్ని పశువులను నిలువరించగలిగారు. వాటికున్న బహుమతులను లాక్కొని కేరింతలు కొడుతూ విజయగర్వంతో చిందులు వేశారు.

**పలువురికి గాయాలు ....** రామిరెడ్డి పల్లి గ్రామంలో జరిగిన జల్లికట్టు సంబరాలలో పశువులను నిలువరించే క్రమంలో దాదాపు 10 మంది యువకులకు పైగా గాయపడ్డారు. గాయపడిన యువకులను స్థానిక ఆసుపత్రికి తరలించి గ్రామస్తులు చికిత్స చేయించారు. ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా గ్రామంలో యువకులు కమిటీగా ఏర్పడి చర్యలు తీసుకున్నారు.

**ప్రత్యేక అకర్షణగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి..**కనుమ పండుగ సందర్భంగా జల్లికట్టు సంబరాలు తిలకించేందు తుడా చైర్మన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఈ సందర్భంగా యువత మోహిత్ రెడ్డిని తమ భుజాలపై ఎత్తుకొని ' మోహిత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి ' అంటూ నినాదాలతో హెూరెత్తించారు. అనంతరం మోహిత్ రెడ్డి పరుష పందేలను వీక్షించారు. పశువుల జాతర వీక్షించేందుకు తరలివచ్చిన వారికి భోజనం, తాగునీటి సౌకర్యాలు కల్పించాలని నిర్వాహకులకు మోహిత్ రెడ్డి సూచించారు. యువత పెద్దఎత్తున తరలివచ్చింది. యువతకు అభివాదం చేస్తూ ఉత్సాహ పరిచారు. అంతకుముందు దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మోహిత్ రెడ్డి నివాళులు అర్పించారు. జల్లికట్టును చూసేందుకు వచ్చిన ప్రజలకు స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## వేడుకగా మహా చండిహెూామం

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :**పౌర్ణమిని పురస్కరించుకొని శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో గురువారం మహా చండీహెూమం వేడుకగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయంలో అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన యాగశాలలో అర్చకుల మంత్రోచ్ఛరణల నడుము మహా చండీహెూమం చేపట్టారు. ఉదయం 9 నుంచి ఆరంభమైన అమ్మవారి మహా చండీహెూమం 11.45 గంటలకు చేపట్టిన పూర్ణాహుతితో ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేసి అమ్మవారికి భక్తి శ్రద్ధలతో అమ్మవారికి కొలిచారు. మహా చండీహెూమంలో పాల్గొన్న భక్తులకు పసుపు, కుంకుమ, గాజులు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కట్టా గోపి యాదవ్, ఈవో కె.మమత, పాలక మండలి సభ్యులు టి.వెంకటేశ్వరరావు, పి.ధనశేఖర్, ఎన్.భారతి, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వేడుకగా శ్రీ రామకృష్ణ తీర్థ ముక్కోటి

**తిరుమల, మేజర్‌న్యూస్:**తిరుమల శేషాచల అడవుల్లోని పుణ్యతీర్థాల్లో ఒకటైన శ్రీ రామకృష్ణతీర్థ ముక్కోటి గురువారం వేడుకగా జరిగింది. ప్రతిఏటా పుష్య మాసంలో పౌర్ణమినాడు శ్రీరామకృష్ణ తీర్థ ముక్కోటి నిర్వహించడం ఆనవాయితీ. శ్రీరామకృష్ణ మహర్షి తపోబలంతో ఈ పుణ్యతీర్థాన్ని సృష్టించినట్టు పురాణాల ద్వారా తెలుస్తోంది. శ్రీవారి ఆలయం నుంచి అర్చక సిబ్బంది మంత్రోచ్ఛారణ చేసుకుంటూ ఊరేగింపుగా బయలుదేరి ఉదయం 10 గంటలకు రామకృష్ణ తీర్థానికి చేరుకున్నారు. అక్కడ కొలువై ఉన్న శ్రీరామచంద్రమూర్తి, శ్రీకృష్ణ భగవానుల విగ్రహాలకు పాలు, పెరుగు, చందనం తదితర సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. రామకృష్ణ తీర్థానికి వెళ్లే భక్తులకు పాపవినాశనం డ్యామ్ వద్ద పొంగలి, ఉప్మా, సాంబారన్నం, పెరుగన్నం, పులిహెూర పొట్లాలు, తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. తీర్థం వద్ద టీటీడీ వైద్య విభాగం ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటుచేసి భక్తులకు మందులు పంపిణీ చేశారు. టీటీడీ ఇంజినీరింగ్, అటవీ విభాగాల ఆధ్వర్యంలో మార్గమధ్యంలో పలుచోట్ల భక్తులకు సౌకర్య వంతంగా ఉండేలా నడకమార్గాలు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

### టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో
## గణతంత్ర దినోత్సవ వేడుకలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**శ్రీకాళహస్తి టైలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని వేడుకలు కార్యాలయం వద్ద జాతీయ జెండాను శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు, టైలర్స్ అసోసియేషన్ గౌరవా ధ్యక్షులు అంజూ రు తారక శ్రీనివాసులు ఆవిష్కరించారు. జాతీయ గీతాలను ఆలపించి, మహనీయుల చిత్రపటాలకు పూజలు చేసే నివాళులర్పించారు. సందర్భంగా గౌరవాధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం గతంలో కలగా మారగా, నేడు తమ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సామాజిక న్యాయం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ అసోసియేషన్ సభ్యులు చాన్ బాషా, సుబ్రమణ్యం, మల్లి కర్జున్, అశోక్, రాజా జఫరుల్లా, సెల్వ నాగ, కృష్ణ, సుధార్, అహ్మద్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి రాజీవ్‌నగర్ ఆర్ఐ భాస్కర్ రూటే సపరేటు

మొదటిపేజీతరువాయి....

శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్ నగర్ నిరుపేదలకు పట్టా ఉన్న పని చెయ్యనీరు. వారు చెప్పిందే వినాలి లేదంటే కట్టిన ఇల్లు కూడా కులదొస్తారు ఇది శ్రీకాళహస్తి రెవెన్యూ అధికారులు తీరు. నిరుపేదలనీ కూడా చూడకుండా వారిపై కొరడా విసురుతారు. కాకులను కొట్టి గద్దలకు పెడతారు అన్న చందాన పేదలను కొట్టి పెద్దలకు పంచిపెడుతున్నారు. కాసులు ఇస్తే పట్టా కరెక్టు అయిపోతుంది ఇవ్వకపోతే ఒరిజినల్ పట్టా ఉన్న నకిలీ పట్టా అని చెబుతారు. ఎటువంటి డాక్యుమెంటు లేకపోయినా ముడుపులు ఇస్తే ఎంచక్కా కట్టడాలు కట్టేయొచ్చు ముడుపులు ఇవ్వకపోతే వారి ఇల్లు జెసిబితో కులదొస్తారు. సాక్షాత్తు ఆర్ఐ సాక్షిగా ఇలాంటి దారుణాలు రాజీవ్ నగర్ లో చూడాల్సి వస్తుంది. తొట్టంబేడు మండలంలోని శివనాథపురం సమీపంలో శ్రీకాళహస్తి- పిచ్చాటూరు రోడ్డు కు ఆనుకొని విగిరిజమ్మ వృద్ధురాలు ఈమెకు ఇందిరమ్మ ఇల్లు ఉంది. సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఓటిఎస్ పథకం కింద రిజిస్ట్రేషన్ కూడా చేసి ఇచ్చారు. అయితే కొంతమంది బడా నాయకులు ఆమె ఇంటి ముందర కడగాలు తీసారని గత వారం రోజులుగా రెవిన్యూ కార్యాలయం చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకుండా పోయిందని వాపోయింది. సమస్య ఉందని చెప్పిన పట్టించుకోని ఆ అధికారి గురువారం మధ్యాహ్నం ఆ వైపుగా వెళుతుంటే నిరుపేదలు మాగోడు పట్టించుకొండి మహా ప్రభు అంటూ వెంట పరిగెత్తారు.ఎట్టకేలకు వారిని చూసి ఆయన ఏమి పరుగులు తీస్తున్నారని హేళనగా మాట్లాడారు. డాక్యుమెంట్స్ తీసుకొని రెవెన్యూ కార్యాలయానికి రమ్మన్నారు. వృద్ధురాలు గిరిజమ్మ మీ దగ్గరకే వారం రోజులుగా తిరుగుతున్నానని ఆవేదన వ్యక్తం చేసింది. పాత్రికేయలను చూసి ఆగిన ఆర్ఐ మొక్కుబడిలా బడా బాబులు ఆక్రమించిన కడగాలు తీసి ఉంటే వాటిని పూడ్చారు. ఆయన వెళ్లిన వెంటనే యథేచ్ఛగా కట్టడాలు మొదలుపెట్టారు.

మా ఇల్లు మమ్మల్ని నిర్మించుకొని మహాప్రభువు...

శ్రీకా ళహస్తి పట్టణంలోని భాస్కర్ పేటకు చెందిన రుక్మిణి ఈమెకు 2009లో ఇంద్రమ్మ హౌసింగ్ కింద రాజీవ్ నగర్ లో 335 ఫ్లాట్ మంజూరు చేశారు. ఈమెకు ఒరి జినల్ పట్టా ఉన్న ఆ రెవెన్యూ అధికారి ఇంటి పనులు చెయ్యనీయడట గత మూడు నెలలుగా ఆయన చుట్టూ ప్రదర్శనలు చేస్తున్నామని వాపోయింది. పట్టా ఉన్నా కూడా పైసలు ఇవ్వలేదని ఆమెను ఇబ్బంది పెడుతు న్నారని పాత్రికేయులు ఎదురుగా ఆయన నిలదీసింది. ఆమెకు సమాధానం చెప్పలేక మొహం చాటేసి మీ పనులు మీరు చేసుకోడంటూ వెళ్లిపోయారు.

### ద్రౌపతి సమేత ధర్మరాజుల
## ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్**

కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సోమనాథ్, ప్రధాన కార్యదర్శి హరిబాబు మాట్లాడుతూ ఆలయం వద్ద కార్యాలయానికి నిర్మాణానికి అభివృద్ధి పనులు జరుగుతున్నాయని విరాళాలు ఇచ్చి నిర్మాణానికి సహకరించాలని వారు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు తిరుపతికి పీసీసీ చీఫ్ షర్మిల రాక



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్** .ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా షర్మిల పదవి బాధ్యతలు చేపట్టి మొట్టమొదటిసారి తిరుపతికి విచ్చేస్తున్నారని, షర్మిల పర్యటనను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విజయవంతం పీసీసీ ప్రధాన కార్యదర్శి గౌడపేర చిట్టి బాబు పిలుపునిచ్చారు.ఈనెల 28 ఆదివారం తిరుపతిలోని రామ తులసి కళ్యాణ మండపంలో ఉమ్మడి జిల్లా నాయకులతో విస్తృత సమావేశం పిసిసి చీఫ్ షర్మిల పాల్గొంటారన్నారు. ఈ సమావేశానికి ఏఐసీసీ కార్యదర్శి జెడి శీలం, సి డబ్ల్యూ సి సభ్యులు రఘువీరారెడ్డి, కొప్పల రాజు, ప్రత్యేక ఆహ్వానితులుగా సి డబ్ల్యూ సి శాశ్వత సభ్యులు గిడుగు రుద్రరాజు, మరికొందరు ముఖ్య నాయకులు హాజరవుతున్నారన్నారు.

# ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు,,

**రామచంద్రపురం మేజర్ న్యూస్** :రామచంద్రపురం మండలం కుప్పం బాదూరు గ్రామంలోని పి ఆర్ ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలు అంబరాన్ని అంటాయి. స్వతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి పూజ చేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రార్థనతో ప్రారంభించి ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలు ఎగురవేసి వందేమాత ఆలపించారు. పలువురు విద్యార్థులు స్వతంత్ర యోధుల అలంకరణతో దేశభక్తిని చాటుకున్నారు. విద్యార్థినీలు దేశభక్తి గీతాలతో సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సుజనా కుమారి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి స్వతంత్ర సమరయోధుల గురించి తెలుసుకొని భావితరాలకు ఆదర్శంగా విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ సురేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నిబద్దత, క్రమశిక్షణ, అంకుట దీక్షతో రాజ్యాంగ రచయిత డాక్టర్ అంబేద్కర్ అడుగుజాడలలో నడుస్తూ దేశ ఉన్నతికి కృషి చేయాలని తెలియజేశారు. ఉపాధ్యాయులు వారి వారి సందేశాలను అందించారు. జాతీయ గీతంతో కార్యక్రమాన్ని ముగించారు. విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులు స్వీట్స్ చాక్లెట్స్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## భారత సమైక్యతను కాపాడుకుందాం

### వడ్లతాంగళ్ బాలాజీ ప్రసాద్ రెడ్డి



వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:**భారత సమైక్యతను కాపాడటానికి ప్రతి పౌరుడు ముందుకు రావాలని ఏపీబీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్లతాంగళ్ బాలాజీ ప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి మండలం టీఎంవీకండ్రిగ గ్రామ సచివాలయంలో శుక్రవారం 75వ గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు బాలాజీ ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదట ఆయన కొబ్బరికాయ కొట్టి భారతమాతకు పూజలు నిర్వహించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి హేమశ్రీ జాతీయ పతాకం ఆవిష్కరించారు. అందరూ జాతీయ జెండాకు వందనం చేశారు. ఈ సందర్భంగా వడ్లతాంగళ్ బాలాజీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... ఎందరో మహనీయుల త్యాగాల ఫలితం భారతావనికి స్వేచ్ఛ లభించిం దన్నారు. దేశ సార్వభౌమ అధికారాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత భావి భారత పౌరులపై ఉందన్నారు. పెద్దలు సంపాదించి పెట్టిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలన్నారు. దేశ కీర్తిని ప్రపంచ దేశాల్లో చాటి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో వలంటీర్లు చామంతి, బిందు, నాగమణి, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవ పురస్కారాన్ని అందుకుంటున్న గుడిపాల ఎస్సై రామమోహన్



ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న ఎస్సై రామ్మోహన్

**గుడిపాల,మేజర్‌న్యూస్:** 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గుడిపాల ఎస్సై రామమో హన్ కు ఉత్తమ సేవా పురస్కారం కలెక్టర్ చేతుల మీదుగా అందించడం జరిగింది. రామ్మోహన్ విధి నిర్వహణలో చేసిన ఉత్తమ సేవలకు ప్రభుత్వం గుర్తించి ఉత్తమ సేవాపురస్కారం అందించినట్లు కలెక్టర్ సగిలి సమ్మోహన్ తెలిపారు.

## అంకాల పరమేశ్వరాలయంలో పూజలు



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్** :కార్వేటినగరం పంచాయతీ డైట్ సమీపంలో ఉన్న అంకాల పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం ఉదయం అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు రావు కాలం పూజలు నిర్వహించారు, ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలను చేశారు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు జగదీష్ కుటుంబ సభ్యులు పా ల్గొన్నారు.

# నల్ల చట్టాలను రద్దు చేయాలంటూ వినూత్న ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** వ్యవసాయ నల్ల చట్టాలు ంద్దుకు పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలంటూ కార్మిక, కర్షక సంఘాలు నాయకులు గళమెత్తారు. గణతంత్ర దినోత్సవం నాడు నాగలి భుజాన కెత్తి పురవీధుల్లో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. అఖిల భారత కార్మిక, రైతు సంఘాలు సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఎట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి ముఖ్య అతిథులుగా ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి జనార్దన్, హేమలత సంయుక్తంగా మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేస్తామని పార్లమెంటు సాక్షిగా ప్రకటించి ఏడాది కాలం గడిచిపోతున్నా ఇప్పటివరకు ఆ ఊసే ఎత్తలేదని మండిపడ్డారు. వ్యవసాయంలో కార్పొరేట్ విధానానికి మోడీ ప్రభుత్వం ఎర్ర తివాచీ పరుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగానే స్మార్ట్ మీటర్లు, ఉచిత విద్యుత్తు రద్దు అంశాలు తెరపైకి వచ్చాయనీ, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను పూర్తిగా పక్కన పెట్టేశారని వివరించారు. అన్నదాతకు మెడకు ఉరితాళ్ళలా మారిన మూడు నల్ల చట్టాలను పూర్తిగా రద్దు చేయకుంటే, రైతులను నిర్దాక్షిణ్యంగా కారుతో తొక్కించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు ఆశిష్ మిశ్రాను అరెస్టు చేయకుంటే, రుణ విమోచన చట్టానికి చట్టబద్ధత తీసుకురాకుంటే ఫిబ్రవరి 16న భారత్ బంద్ నిర్వహిస్తామని హెచ్చరించారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామనాయుడు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అంగేరి పుల్లయ్య, జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, గంధం మణి, సంక్రాంతి వెంకటయ్య, నాగరాజు, రంగయ్య, రమణయ్య, వెంకటేష్, వేణు, గురునాథం, ఏఐటీయూసీ నాయకులు కత్తి ధర్మయ్య, బాలగురవయ్య, మించల శివకుమార్, గోపి తదితరులు పాల్గొన్నారు.

### శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో

## గణతంత్ర దినోత్సవం వేడుకలు

### దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు



గణతంత్ర్య వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండాను శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో అంజూరు తారక శ్రీనివాసులు ఆవిష్కరించారు. భరత్ మాత చిత్రపటాన్ని ఏర్పాటు చేసి అర్చకులు వేద పండితులు విశేష పూజలు జరిపారు. జై భారత్ మాత టు నినాదాలు చేశారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో మాట్లాడుతూ స్వతంత్రాన్ని సాధించి మనకు ఇచ్చిన మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగాలని, వారి ఆశయాలు అనుగుణంగా మనం చేపట్టే ఏ పనైనా అంకితభావంతో చేస్తూ ముందుకు సాగాలు ఉన్నారు. దేవాలయాలు ధర్మానికి పరిరక్షణకు ప్రతీకలని ప్రతినిధులుగా మనం ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత మనపై ఉందని గుర్తించాలన్నారు. ధర్మం న్యాయం నిజాయితీతో విధులు నిర్వహించి అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానిత సభ్యుడు చింతామణి పాండు,ఆలయ అధికారులు అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, ఏఈఓ వెంకట సుబ్బయ్య, సతీష్ మాలిక్, లోకేష్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ నూకరత్నం, టెంపుల్ సూపర్డెంట్ నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్ నాయుడు, సుబ్రహ్మణ్యం యాదవ్, చైర్మన్ సిసి సుదర్శన్ రెడ్డి, మరియు ఎస్పీఎఫ్ సిబ్బంది, హోంగార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన చదలవాడ సుచరిత

**తిరుపతి, మేజర్ న్యూస్ :** తిరుపతికి చెందిన విద్యావేత్త డా క్టర్ చదలవాడ సుచరిత గురు వారం విజయవాడలోని బిజెపి రాష్ట్ర కార్యాల యంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. సుచరిత కు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గు బాటి పురందేశ్వరి పార్టీ కండువా వేసి పార్టీ లోకి ఆహ్వానించారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి కూడా ఉన్నారు.

### నేడే ఎంపీడీవో కార్యాలయంలో వైయస్సార్ ఆసరా పథకం చెక్కులు పంపిణీ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్ :** కార్వేటినగరం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణ ంలో శనివారం ఉదయం 9:00 గంటలకు వైయస్సార్ ఆసరా పథ కం సంబంధించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎక్సైజ్ మంత్రి నారాయణస్వామి చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ కార్యక్ర మాన్ని నిర్వహించడం జరుగుతు ందని, ఎంపీడీవో మోహన్ మురళి తెలిపారు.కార్యక్రమానికి మండల అధ్యక్షులు, జిల్లా ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు, సర్పంచులు ఎంపీటీసీ మెంబర్లు, పజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలన్నారు.

# రైతు హామీలు ఏమయ్యాయి మోడి



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

### అఖిల భారత సంయుక్త కిసాన్ మోర్చా

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న రైతు ప్రజా వ్యతిరేక విధానాలు పట్ల సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా అఖిల భారత కిసాన్ సభ రాష్ట్ర నాయకులు ఏ రామానాయుడు జిల్లా కన్వీనర్ సి సుధాకర్ రెడ్డి ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి హేమలత మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలు దేశ రైతాంగం పట్ల తీవ్ర ప్రమాదంగా పరిణమిస్తున్నాయని, రైతు వ్యతిరేక నల్ల చట్టాలను ఉపసంహరించుకునే సందర్భంలో పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన హామీలను నేటికీ కూడా అమలు చేయకపోవడం రైతాంగం పట్ల మోడీ ప్రభుత్వానికి ఉన్న కుటిల మనస్తత్వాన్ని తెలియజేస్తుందని ఆగ్రహించారు. ఇటు రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ అడుగులకు మడుగులొత్తే విధంగా వ్యవహరిస్తూ తన స్వామిభక్తిని నిరూపించుకుంటుందని ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే రైతులకు నాణ్యత కలిగిన ఉచిత విద్యుత్తును అందిం చాలని, మోటార్లకు స్మార్ట్ మీటర్లను జోడించకుండా రద్దు చేయాలని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఎరువులు, విత్తనాలకు రాయితీ కల్పించాలని,ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతాంగానికి నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. తమది రైతు ప్రభు త్వం అని బీరాలు పలకడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సరికాదని ఇటువంటి రైతు వ్యతిరేక ప్రభు త్వాలకు ప్రజలు,రైతులు తొందర్లోనే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అఖిల సంఘాల నాయకులు పుల్లయ్య, ఇలప నాగేంద్ర బాబు, కత్తి రవి, ధర్మయ్య,, ఎం శివకుమార్, గురవయ్య, రొడ్డ గోపి, మణి,జనార్ధన్, బెల్లంకొండ శ్రీనివాసులు, అల్లేయ్య తదితరులు పాల్గొన్నారు

## క్రీడలతో మానసిక ఉల్లాసం : మేయర్ శిరీష



విద్యార్థులకు బహుమతులను అందచేస్తున్న దృశ్యం

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :**క్రీడలతో మానసిక ఉల్లాసం, ఏక్రాగత పెరగడంతో మానసిక ఒత్తిడి తగ్గుతుందని, తద్వారా ఎంచుకున్న గమ్యానికి అవలీలగా చేరుకోచ్చని మేయర్ డాక్టర్ శిరీష తెలిపారు. న్యూ బాలాజీ కాలనీ లోని భాష్యం పాఠశాలలో 75 గణతంత్ర దినోత్సవ పురస్కరించుకొని జోనల్ ఇంచార్జ్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంట్రా జోనల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులగా మేయర్ డాక్టర్ శిరీష, రుయా డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ సుబ్బారావు, ఆచార్య చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ మధుసూదన్ రావు పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగరవేసి గౌరవ వందనం చేసి విద్యార్థులకు 75వ గణతంత్ర శుభాకాంక్షలు తెలియజేశారు. క్రీడల వలన ఏక్రాగత పెరుగుతుందని, మానసిక ఒత్తిడి తగ్గుతుందని, స్నేహపూరిత వాతవరణన అలవాటు పడతరాని, శారీరక ఎదుగుదలకు క్రీడల ఆవశ్యకతను తెలియజేస్తూ, క్రీడలలో గెలుపు ఓటములు సహజమని అన్నిటిని సమానంగా స్వీకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ బాలాజీ గారు, శ్రీనివాస రావు, ఆంజనేయులు, నేతాజీ, లిటిల్చాంప్స్ హెడ్. యష ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విదార్థులు పాల్గొన్నారు అనంతరం క్రీడలలో గెలుపొందిన విజేతలకు బహు మతులను ప్రధానం చేశారు.

## 28 న జీ తెలుగులో డాన్స్ రియాలిటీ షో సూపర్ జోడి ప్రారంభం

**తిరుపతి, మేజర్‌న్యూస్ :** జీ తెలుగు టెలివిజన్ లో ఈనెల 28వ తేదీన ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్న బాలకృష్ణ నటించిన భగవంత కేసరి సినిమా ప్రదర్శన ఆదివారం సాయంత్రం ఐదున్నర గంటలకు ప్రదర్శించనున్నట్లు జీ తెలుగు కంపెనీ ప్రతినిధి ప్రసాద్ తెలిపారు. గురువారం తిరుపతిలో ఆయన మీడియాతో మాట్లా డుతూ సినిమానే కాకుండా తెలుగు ప్రేక్షకులను బుల్లితెర వెండితెరపై అలరిస్తున్న తారాలు తమ జోడిలతో కలిసి జంటగా తమలోని ప్రతిభను నిరూపించుకునేందుకు సూపర్ జోడి వేదికను అందిస్తోందని చెప్పారు. ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు సూపర్ జోడి ప్రీమియర్ షో జీ తెలుగు టెలివిజన్లో మాత్రమే ప్రదర్శించనున్నట్టు చెప్పారు. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ముఖ్యఅతిథిగా ఆదివారం రాత్రి 9 గంటలకు ప్రసారం కానున్నదని ఈ షోకి న్యాయ నిర్ణేతలుగా సినీనటి మీనా కొరియోగ్రాఫర్ రఘు మాస్టర్ హీరోహిన్ దేవి విజయ్ కుమార్ వ్యవహరించనున్నట్టు చెప్పారు. బనావో భేటీకో షేర్ కాంటెస్ట్ నిర్వహించనుందని, ఆ పోటీలో విజేతలుగా నిలిచిన వారికి సర్ప్రైజ్ కానుకలు పొందుతారని భగవంత కేసరి సినిమా తప్పక చూసి మీరు కూడా ఈ పోటీలలో పాల్గొనవచ్చునని తెలిపారు.

## ఘనంగా పౌర్ణమి వేడుకలు



పూజలు చేస్తున్న అర్చకులు

**రామచంద్రపురం మేజర్ న్యూస్ :** రామచంద్రపురం మండలం అ నుపల్లి పంచాయతీ రేఖలచేను గ్రామం వద్ద గల శ్రీ జన్మస్థల శివాలయంలో పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పరిసర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివనామ స్మరణలు చేస్తూ భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేకల చేను గ్రామానికి చెందిన పసపుల రాజారెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొంగ్లకుంట గురునాథ్ రెడ్డి మరియు ట్రస్ట్ మెంబర్లు, తిరుపతి సంకల్ప హాస్పిటల్ డైరెక్టర్ బండ్ల సోమేశ్వర్, తిరుపతికి చెందిన ఆధ్యాత్మిక ఉపన్యాసకులు శ్వేత చంద్రమౌళి , ప్రముఖ పతంజలి యోగా గురువు ప్రభాకర్ శెట్టి టీటీడీ ఉద్యోగి రాధా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భవన్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



జెండా వందనం చేస్తున్న దృశ్యం

కుప్పం, మేజర్‌న్యూస్ : కుప్పం ఎన్టీఆర్ భవన్‌లో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఎన్టీఆర్ భవన్ లో మహాత్మ గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి జోహార్లు కట్టించారు. అనంతరం కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, నియోజకవర్గ ఇన్చార్జి పి.ఎస్ మునిరత్నం,టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు జాతీయ జెండా ఎగంవేశారు. ఈ సందర్భంగా వారు కుప్పం ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ...డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందని వ్యాఖ్యానించారు. లౌకికత్వం, సమానత్వమే రాజ్యాంగం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రపంచంలోనే అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని రూపొందించి భారత దేశానికి అందించిన దార్శనికులకు ఈ శుభప్రదమైన రోజు అని చెప్పారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రజలకు ఒక భరోసా అని పాలకులకు మార్గనిర్దేశమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవిస్తూ బాధ్యతగల పౌరుడిగా మెలగాలని సూచించారు. రాజ్యాంగ స్ఫూర్తితో భారతదేశాన్ని ప్రపంచ దేశాలకు ధీటుగా నిలబెట్టిందని అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్వేటి నగరం ఎస్ఐ దస్తగిరికి సన్మానం



ఎస్ఐ దస్తగిరిని సన్మానిస్తున్న దృశ్యం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటి నగరం ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న దస్తగిరి సి ఐ పదోన్నతి పొందడంతో, కార్వేటినగరం చెందిన ప్రజా ప్రతినిధులు అభిమానులు, సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ గుణశేఖర్ మరియు ఉపాధ్యాయులు దుశ్యాలవతో సన్మానించి జరిగింది.

## అట్టహాసంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



గణతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:**దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరి పండుగగా జరుపుకునే గణతంత్ర దినోత్సవ వేడుకలను రోసా మిస్టికా పాఠశాలలో ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలకు పారా ఒలంపిక్స్ పతాక విజేత ప్రభాకరన్ ముఖ్యఅతిథిగా పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి గణతంత్ర వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకరాలు రూబీ మాట్లాడుతూ 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు తమ పాఠశాలకు ముఖ్య అతిథిగా ఒలంపిక్స్ పతాక విజేత రావడం తనకి ఎంతో గర్వ కారణమని ఆయన చేతుల మీదగా తమ పాఠశాల గణతంత్ర వేడుకలు జరపడం తమ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. అంగవైకల్యం క్రీడలకు లోపం కాదని నిరూపించి ఎంతోమందికి ఆదర్శప్రాయంగా ప్రభాకరన్ నిలిచారని. పారా ఒలంపిక్స్ లో జావిలిన్ త్రో మరియు షార్ట్ పుట్ వంటి అథ్లెటిక్స్ క్రీడల్లో పాల్గొని దేశం తరుపున ఎన్నో పథకాలను కైవసం చేసుకున్నట్లు ఆమె తెలిపారు. క్రీడలతోనే ఆయన ప్రభుత్వ ఉద్యోగాన్ని కూడా సాధించినట్లు విద్యార్థిని, విద్యార్థులకు తెలుపుతూ ప్రతి ఒక్కరు కూడా ఇటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని క్రీడల్లో రాణించాలన్నారు. 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎంతోమంది త్యాగమూర్తుల ఫలితంతో మన దేశానికి స్వతంత్రం వచ్చిందని ప్రపంచంలోనే ఏ దేశంలోను లేని ప్రజాస్వామ్య వ్యవస్థ కేవలం మన భారతదేశంలోని ఉందని అటువంటి ప్రజాస్వామ్య దేశాన్ని కాపాడుకునే బాధ్యత విద్యార్థి దశ నుండే అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాలలో సాంస్కృతిక కార్యక్ర మాలను నిర్వహించి గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ గణతంత్ర వేడుకల్లో విద్యార్థుల మార్చ్ ఫాస్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పెరియా సిస్టర్, షర్మిల, సుగంధ మని మరియు పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉత్కృష్ట యోగ్యత ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:**

75వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా పలువురు ఉత్కృష్ట యో గ్యత గల ఉద్యోగులకు ప్రశంసా పత్రములు అందు కున్నట్లు పలమనేరు మున్సిపల్ కమిషనర్ తెలి పా రు. పలమనేరు పురపాలకసంఘములో ఉత్తమ సే వలు అందించిన అందులకు గాను చిత్తూరు జిల్లా కలెక్టర్ వారి చేతుల మీదగా ఉత్కృష్ట యోగ్యత గల ఉద్యోగులకు ప్రశంసా పత్రముల ఇవ్వడం జరిగి నది. పలమనేరు మునిసిపల్ మేనేజరు యస్.కె .ఖా దర్ మొహిద్దిన్,పలమనేరు కొత్త పేట వార్డు సచి వాలయ వార్డు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సెక్రటరి పచ్చపాల లోకేష్, పలమనేరు రాజీవ్ గాంధీ నగర్, వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ సెక్రెటరి కె.నిత్యా నంద, ,పలమనేరు పురపాలక సంఘము వార్డు శా నిటేషన్ సెక్రటరి పి.దామోదర్,పలమనేరు పురపా లక సంఘ పారిశుధ్య కార్మికుడు మురళి, ఉత్కృష్ట యోగ్యత ప్రశంసా పత్రములు అందుకున్నారని తెలిపారు. ప్రశంస పత్రాలు అందుకున్న వీరికి పల మనేరు పురపాలక సంఘం చైర్ పర్సన్ చా ముండేశ్వరి సుధాకర్, మున్సిపల్ కమిషనర్ ఈ సం దర్భంగా అభినందనలు తెలిపారు.

## శ్రీకాళహస్తిలో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు



గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**శ్రీకాళహస్తి పట్టణం, బిక్షాల గోపురం వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారతదేశ 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం జాతీయ జెండాలతో జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి బాలకృష్ణయ్య, సిరాజ్ భాషా, మున్నా,బుల్లెట్ జై శ్యామ్, చింతామణి పాండు,మని,పటాన్ ఫరీద్, ఫజల్, మధు రెడ్డి, లక్కమనేని కృష్ణ,హేమంత్, కార్తిక్, చందమామల కోటయ్య, రఘు తదితరులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తిలో జరిగిన భారతదేశ 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా స్వర్గీయ శాంతారావు జై పవర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం జాతీయ జెండా ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ది స్కూల్లో విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శెట్టిపల్లి సురేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గోల్డ్ మెడల్స్ గిఫ్ట్ బాక్స్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనార్దన్ రావు పవర్, కోపరేటివ్ టౌన్ బ్యాంక్ చైర్మన్ శెట్టిపల్లి సురేష్, రత్నం రెడ్డి, సిరాజ్ భాష, మున్నా, బుల్లెట్ జయ శ్యామ్, స్వామి, పటాన్ ఫరీద్, జయ రామయ్య, ఆర్కార్డ్ శేఖర్, వల్లం గోపి, సాగిరభి, జయశ్రీ, మాధవి, చందమామల కోటయ్య, ఫజల్ తదితరులు పాల్గొన్నారు

## అమర రాజా విద్యాలయంలో

## 75వ ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట మండలం కరకంబాడి అమరరాజా విద్యాలయంలో 75వ ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా అమరరాజా కంపెని ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ మేనేజింగ్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం హాజరైయ్యారు. అనంతరం మన రాజ్యాంగంలోని విధులను బాధ్యతగా నిర్వర్తించాలని, విద్యార్థులు భవిష్యత్తులో అన్ని రంగాలలో రాణించాలని తెలియజేశారు. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథి బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులు, ప్రదర్శించిన వివిధ శకటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గ్లోరి దేవప్రియ, ఉప ప్రధానోపాధ్యాయురాలు జయంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సాంస్కృతిక కార్యక్రమాల దృశ్యం

## శ్రీవారి సేవలో రాజకీయ., సినీ ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్**:తిరుమల శ్రీవారిని పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపి విరామ సమయంలో కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర రావు సినీ నటుడు శివాజీలు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు సమర్పించుకున్నారు. దర్శనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీంర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంలో సత్కరించారు.





# వాడవాడలా ఘనంగా రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు



జెండాను ఊరేగిస్తున్న దృశ్యం

కార్వేటినగరం, మేజర్‌న్యూస్: కార్వేటినగరం మండలంలో ఉన్న ప్రభుత్వ విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఘనంగా రిపబ్లిక్‌డే దినోత్సవాలు సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఎంపీపీ లతా బాలాజీ, మండల విద్యావంతుల కేంద్రంలో ఎంఈఓ విజయ్ కుమార్, తాసిల్దార్ కార్యాలయంలో రవికుమార్ రాజు, విద్యుత్ శాఖ ఏడి కార్యాలయంలో నాగరాజు, డైట్ విద్యాసంస్థల ఇన్చార్జి ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం, జూనియర్ కళాశాలలో స్వర్ణ లత, సర్కిల్ కార్యాలయంలో సీఐ సత్తిబాబు, ఎస్సై దస్తగిరి, సిడిపిఓ కార్యాలయంలో పద్మసునంద, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో వైద్యులు గోపీనాథ్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయిలు రెడ్డి, స్థానిక పంచాయతీ కార్యాలయంలో ధనంజయవర్మ, శ్రీ లక్ష్మీనరసింహ విద్యా సంస్థలు జెండాను ర్యాలీ నిర్వహించారు, గాండ్లమిట్ట కుడలి వద్ద సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం రిపబ్లిక్‌గా అమోదించుకున్న రోజుగా జనవరి 26 ను గుర్తు చేసుకుంటున్నామని, ఇది ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయమని తెలిపారు. అనంతరం విద్యార్థులకు, అధ్యాపకులు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు దిలీప్ కుమార్, ధనంజయ రెడ్డి, పురుషోత్తం, ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు, గాయత్రీ, అరుణ కుమారి, కేశవులు హేమారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ధనంజయ రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ బాలసుబ్రమణ్యం ఆచారి, సీఎన్. లత, హరిబాబు, బాబు, కార్తీక్, విశ్వనాధం, పీడీ జోగి ప్రసాద్, లావణ్య, జేఏ అశ్విని, సిబ్బంది అరుణ, మురళి, విద్యార్థులు పాల్గొన్నారు.



సాంస్కృతిక కార్యక్రమాల దృశ్యం

# పదవుల్లో మెప్పు కోసమే పేర్లు....

**- గణతంత్ర దినోత్సవ వేడుక నోచుకోని సింగల్ విండో కార్యాలయం**



గణతంత్ర దినోత్సవం వేడుకలు జరగని పెనుమూరు సింగల్ విండో కార్యాలయం

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** పెనుమూరులో పదవుల మెప్పు కోసమే పేర్లు వేసుకుంటూ గొప్పలు తిప్పులు చెప్పుకుంటున్నా నాయకులకు పేరు తెచ్చి పెట్టిన కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ వేడుక నిర్వహించడంలో నిర్లక్ష్యం వహించారంటూ పలువురు వాపోతున్నారు. పెనుమూరులోని సింగల్ విండో కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం వేడుకల్లో జరపకపోవడంతోనే వస్తున్న విమర్శలు. అయితే సింగల్ విండో అధ్యక్షుడు గోవిందరెడ్డి స్థానిక నాయకులతో పెనుమూరులోని చెక్పోస్ట్ కూడలి వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి వారితో కలిసి వేడుకలు చేయడం జరిగిందే కానీ, అధికార ప్రభుత్వంలో ఉంటూ సింగల్ విండో కార్యాలయానికి ఛైర్మన్గా పేరు చెప్పుకుంటున్న గోవిందరెడ్డికి ఎంత మాత్రం దేశభక్తి ఉందో ఇట్ట అర్ధమవుతుందంటూ పలువురు వాపోతున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు తమ సొంత కార్యాలయంలో నిర్వహించడం తెలియదా అంటూ పలువురు ఆరోపిస్తున్నారు.

# ఉచిత కంటి ఆపరేషన్...

**- శిబిరాన్ని ప్రారంభించిన తుడా ఛైర్మన్**
**- ఫిబ్రవరి 1వ తేదీ వరకు సాగనున్న కంటి చికిత్సలు**
**- అవసరమైన వారికి అప్పటికప్పుడే ఆపరేషన్లు**
**- రూ 20 లక్షల ఖర్చుతో ఏర్పాటు చేసిన ఎన్నారై డాక్టర్ మోహన్ మల్లం**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శంకర్ నేత్రాలయ వారి ఆధ్వర్యంలో ఎన్నారై డాక్టర్ మల్లం మోహన్ సహకారంతో నేటి నుండి ఫిబ్రవరి1వ తేదీవరకు తొండవాడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో అన్ని కంటి సమస్యలకు ఉచితంగా వైద్యపరీక్షలు, ఆపరేషన్,నిర్వహించడం జరుగుతుందని తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం తొండవాడ గ్రామానికి చెందిన ఎన్నారై డాక్టర్ మల్లం మోహన్ ఆయన సతీమణి పద్మ, తమిళనాడు రాష్ట్రం చెన్నై శంకర్ నేత్రాలయ సంయుక్తం గా నేటి నుండి ఫిబ్రవరి 1వ తేదీ వరకు వారం రోజులపాటు తొండవాడ గ్రామం పంచాయతీ కార్యాలయం వద్ద అన్ని రకాల కంటి సమస్యలకు ఉచితంగా వైద్య పరీక్షలు, కంటి ఆపరేషన్లు నిర్వహించేందుకు ఉచిత కంటి శుక్ల ఆపరేషన్ శిబిరాన్ని ఏర్పాటు ఈ శిబిరాన్ని తుడా ఛైర్మన్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నరసింగాపురం సింగల్ విండో ఛైర్మన్ మల్లం చంద్రమౌళి రెడ్డి, ఎన్నారై డాక్టర్ మల్లం మోహన్, సతీమణి పద్మ, సర్పంచ్ దీపికా రెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ మోహన్ తొండవాడలోనే పుట్టి ఇక్కడే విద్యను అభ్యసించి విదేశాలలో గత 40 సంవత్సరాలుగా డాక్టర్ వృత్తిని కొనసాగిస్తున్నారని తెలిపారు. సొంత ఊరి పై అభిమానంతో ఆయన శంకర్ నేత్రాలయ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. అన్ని కంటి సమస్యలకు పరీక్షలు నిర్వహించడం తోపాటు అవసరమైన వారికి వేలాది రూపాయల ఖర్చుతో కూడుకున్న ఆపరేషన్లు సైతం ఉచితంగా నిర్వహిస్తున్నారని చెప్పారు, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తుడా ఛైర్మెన్ మాట్లాడుతూ డాక్టర్ మోహన్ మల్లం, పద్మ సేవలను కొనియాడారు. తల్లి దండ్రుల పట్ల ప్రేమ, సొంత గ్రామానికి చేయాలన్న తపనతో ఉచిత కంటి వైద్య శిబిరానికి శ్రీకారం చుట్టడం అభినందనీయం అని ప్రశంసించారు. ఉచిత కంటి పరీక్షలను చెవిరెడ్డి మోహిత్ రెడ్డి.. డాక్టర్ మోహన్ మల్లం, పద్మ తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# సబ్ జైలులో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి సబ్ జైలులో 75 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను తిరుపతి సిటీ ఛాంబర్ ఆధ్వర్యంలోశుక్రవారం ఘనంగా నిర్వహించారు. తిరుపతి సిటీ ఛాంబర్ 1134 వ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సబ్ జైలులోని మహాత్మా గాంధీ ఆత్మకథ సత్యంతో నా ప్రయోగాలు పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ ఈ పవిత్రమైన రోజున, మన దేశం, భారతదేశం సుదీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న స్వాతంత్ర్యం సాధించుకొని, ఆ అచంచలమైన సంకల్పాన్ని కాపాడుకొంటు, ఏర్పాటుచేసుకొన్న రాజ్యాంగానికి నేటికి 75 సంవత్సరాలు పూర్తి అయినదని, ఆ రాజ్యాంగ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు భారతదేశ ఖ్యాతిని ఇనుమడింప చేయాలని కోరారు. సేవ భావంతో సుమారు 1134 కార్యక్రమాలను నిర్వహించిన సంస్థ కేవలం తిరుపతి సిటీ ఛాంబర్ ఒక్కటేనని అందుకుగాను ఈ గణతంత్ర దినోత్సవం రోజున ఈ సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు ఆయుబుఖాన్, షణ్ముగం యాదవ్‌లను, వారి సభ్యులను అభినందిస్తున్నానని అన్నారు. తిరుపతి బంగారు వర్తక సంఘం అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ మన 75వ గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నప్పుడు, మన స్వాతంత్ర్యం గొప్ప బాధ్యతతో వచ్చిందని, మన పూర్వీకులు పోరాడిన ప్రజాస్వామ్యం, లౌకిక వాదం, సమగ్రత విలువలను కాపాడుకోవడం మన కర్తవ్యం. మన సమాజంలో ఇప్పటికీ కొనసాగుతున్న పేదరికం, నిరక్షరాస్యత మరియు సామాజిక అన్యాయాలను నిర్మూలించడానికి మనం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ సూపరింటెండెంట్ గురుశేఖర్ రెడ్డి, తిరుపతి సిటీ ఛాంబర్ వ్యవస్థాపక అధ్యక్ష, కార్యదర్శులు ఆయుబుఖాన్ మరియు షణ్ముగం యాదవ్, ప్రాజెక్ట్ ఛైర్మన్లు పి.సి.స్వామి, కరుణానిధి, ప్రొ. స్టాన్లీ జయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అబద్ధాలు మోసాలుతో గిరిజనుల్ని ఎన్నాళ్లు మోసగిస్తారు

**- టీడీపీ తిరుపతి పార్లమెంట్ ఎస్టి సెల్ అధ్యక్షులు ఎం.సుబ్బయ్య**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో సబ్ ప్లాన్ నిధుల్ని దారిమళ్లిస్తున్నది కాక ఎస్టీ సబ్ ప్లాన్ అమలుల్లో రాష్ట్రం దేశంలోనే తొలి స్థానంలో ఉందని దుష్ప్రచారం చేస్తున్నాడని, తమవర్గాలకు జరుగుతున్న అన్యాయంపై, గిరిజన మంత్రులు నోరెత్తలేని దుస్థితిలో ఉన్నరని ఎం సుబ్బయ్య ధ్వజమెత్తారు. కులాలు మధ్య సామాజిక అంతరాలు ఉండబట్టే ఎస్సీ ఎస్టీలకు రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్లు, ప్రత్యేక రాయితీలు లభించాయి. ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు అనేవి గిరిజనులకు మాత్రమే ఖర్చుపెట్టాలి. నవరత్నాల్లో పెట్టే ఖర్చుని గిరిజనుల లెక్కల్లో చూపడం ముమ్మాటికీ ఆ యావర్గాలను వంచించడమే. న్యాయ స్థానాలు ముట్టికాయలు వేసిన సరే పట్టించు కోకపోవడం నిజంగా సిగ్గు చేటన్నారు. జగన్ని నమ్మి ఓట్లేసిన గిరిజనులు నోళ్లలోనే ఆయన సున్నం కొట్టాడు. జగనన్న పాలనలో గిరిజనులపై జరిగినన్ని దాడులు, వేధింపులు, అత్యాచారాలు దేశంలో ఎక్కడా జరగలేదు. జగన్ రెడ్డిని నమ్మి ఓట్లేసిన గిరిజనులే 2024లో ఓడించడం ఖాయమని ఎం సుబ్బయ్య ధీమా వ్యక్తం చేశారు.

# కందాడై రామానుజ అయ్యంగార్ మార్గం ప్రారంభం

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** 40 ఏళ్లగా పరిష్కారం కానీ భవాని నగర్‌లోని రోడ్డును కార్పొరేషన్ కౌన్సిల్ సహకారంతొ పూర్తి చేసామని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. పరిష్కారం కానీ రోడ్డును వెడల్పు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిన కందాడై రామానుజ అయ్యంగా మార్గంను శుక్రవారం టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా, ఎమ్మెల్యే అభ్యర్థి డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరితతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా భూమన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళ నుండి ఈ రహదారి వెడల్పుకు ప్రయత్నాలు సాగినా కుదరలేదనే విషయాన్ని భూమన గుర్తు చేస్తూ నేడు జగనన్న తోడ్పాటుతో మునిసిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ కృషితో ఈ రహదారి అభివృద్ధి చెందడం జరిగిందన్నారు. శ్రీవేంకటేశ్వర స్వామి వారికి సేవ చేసిన కందాడై రామానుజ అయ్యంగార్ పేరును ఈ మార్గానికి పెట్టడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ నగరాభివృద్ధి ఒక లక్ష్యంతో ముందుకు వెలుతున్నామని, నాడు తిరుపతిలో ఎటు చూసినా ఇరుకు రోడ్లు, ట్రాఫిక్ అస్తవ్యస్తంగా వుండగా, నేడు విశాలమైన ఇన్నర్ రోడ్లతోనూ, నూతన మాస్టర్ ప్లాన్ రోడ్లతో నగరం ఏంతో అభివృద్ధి సాధించిందన్నారు. జరగనున్న ఎన్నికల్లో జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుంటే రాష్ట్రం మరింత అభివృద్ధి సాదిస్తుందని, తిరుపతి అభివృద్ధికై చిత్తసుద్ధితో పని చేస్తున్న తనకి ఎమ్మెల్యే గా అవకాశం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత మాట్లాడుతూ చాలా చిన్నపాటి ఈరోడ్డును ఐదు కోట్లతో కాలువను ఆధునికరించి, విశాలమైన రోడ్డుగా ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆర్.సి.మునికృష్ణ, దూది కుమారి, శేఖర్ రెడ్డి, వరికుంట్ల నారాయణ, తాళ్ళూరి రత్నకుమారి, తిరుపతి మునిరామిరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు వెంకటరెడ్డి, మునిసిపల్ అధికారులు ఎస్.ఈ మోహన్, ఎంఈలు వెంకటరామిరెడ్డి, చంద్రశేఖర్, డిఈ విజయకుమార్ రెడ్డి, నాయకులు దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, దినేష్ రాయల్, అశోక్ రెడ్డి, చందూ రాయల్, వెంకటేష్ రాయల్, తలారి రాజేంద్ర, లల్లీ వెంకటేశ్వర్లు, గీత, పునీత, కాంట్రాక్టర్లు పాలడుగు వేణు, సహన్ పాల్గొన్నారు.



# దేశ రక్షణే... దైవభక్తిగా

**- ప్రతి సైనికుడు అందరికీ ఆదర్శం**
**- చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి**
**- మాజీ సైనిక ఉద్యోగులకు సన్మానం**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మాజీ సైనికు ఉద్యోగుల కార్యాలయంలో జాతీయ జెండాను మాజీ సైనిక ఉద్యోగులు ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి, ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి పాల్గొని జండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో దేశం కోసం యుద్ధాలు చేసిన మాజీ సైనికులను ఘనంగా సన్మానించారు. అనంతరం వారిని ఉద్దేశించి హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ దేశసేవే దైవభక్తిగా భావించి ఎన్నో పోరాటాలు చేసిన యోధులకు సన్మానించుకోవడం ఎంతో ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికు ఉద్యోగుల అధ్యక్షుడు నరసింహారెడ్డి, కార్యదర్శి వెంకటరమణారెడ్డి, మాజీ సైనిక ఉద్యోగులు భక్తవత్సలం జనార్దన్ రెడ్డి వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీలోకి తొండమనాడు దళితవాడ యువత

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి మండలం బొక్కేసం పళ్లెం, రామలింగాపురం, తొండమనాడు దళితవాడ గ్రామాల్లో ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికలల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, బొజ్జల సుధీర్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు. బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారానికి బొక్కేసం పళ్లెం, రామలింగాపురం, తొండమనాడు దళితవాడ గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కామేష్ యాదవ్, క్లస్టర్ ఇంచార్జి బత్తి రెడ్డి, సీనియర్ నాయకులు ఈశ్వర్ రెడ్డి, జగదీష్ రెడ్డి, యూనిట్ వెంకట్ రెడ్డి, సుభాషిణి,గ్రామ నాయకులు మహేశ్వర్ రెడ్డి, రవి, కే రవి, కృష్ణ, దామోదర్ రెడ్డి, శివ, మాజీ సర్పంచ్ రఘురామయ్య,నవీన్, మనోజ్, గిరి వాసు, దినేష్, రవి, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# జిల్లాలో ఘనంగా గణతంత్ర వేడుకలు

## - తిరునగరిలో రెపరెపలాడిన తివర్ణ ప్రతాకం



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** జిల్లాలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు విద్యాసంస్థలు, యూనివర్సిటీలు, కళాశాలలో పలు రాజకీయ పార్టీ కార్యాలయాలలో మూడు రంగుల జెండాను ఆవిష్కరించి సంబరాలు జరుపుకున్నారు. అందరికీ స్వీట్లు పంపిణీ చేసి గణతంత్ర దినోత్సవ విశిష్టతను గురించి పలువురు తెలియజేశారు.

**కార్పొరేషన్ కార్యాలయంలో:** ఎందరో త్యాగమూర్తుల ఫలమే మనకు స్వాతంత్రం లభించిందని, అటువంటి మహనీయులకు కృతజ్ఞతలు తెలుపుతూ వారిని స్మరించుకోవాలని మేయర్ డాక్టర్ శిరీష తెలిపారు. కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్, నగరపాలక సంస్థ కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మేయర్ మాట్లాడుతూ ఎందరో త్యాగాలు, పోరాటాల ఫలితంగా మనకు స్వాతంత్ర్యం లభించిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆంజనేయులు, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, ఎంఈలు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, డిఈ విజయకుమార్‌రెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, ఆర్వోలు కెఎల్.వర్మ, సేతుమాధవ్, మేనేజర్ చిట్టిబాబు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

**27వ డివిజన్ సచివాలయంలో:** నగర పరిధిలోని 27వ డివిజన్ సచివాలయం ఆవరణలో శుక్రవారం ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేయర్ డాక్టర్ శిరీష విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మేయర్ మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తులు పోరాటంతో భారత దేశానికి స్వతంత్రం వచ్చిందన్నారు. మూడు సంవత్సరాల వ్యవధిలో నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధిని ప్రతి ఒక్కరు చూశారని, అభివృద్ధికి అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే భూమన, కార్పొరేటర్లు సహాయ సహకారాలతో మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మునిశేఖర్, గజేంద్ర, నాగేశ్వరరావు, గీతా యాదవ్, హేమలత, సచివాలయ సిబ్బంది గోపాలకృష్ణ, పల్లవి, వాసు, రెడ్డి శేఖర్, హరిత, వాణి పాల్గొన్నారు.

**తుడా కార్యాలయంలో:** తుడా కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హాజరై విసి హరికృష్ణ తో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి జాతీయ గీతాన్ని ఆలపించి గౌరవ వందనం చేశారు. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం మనందరికీ ధైర్యాన్ని, స్ఫూర్తినిస్తోందని, అధికారులు, సిబ్బందికి, ప్రజలకు, గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పట్టణాభివృద్ధి సంస్థ(తుడా) తరపున గ్రామీణ, పట్టణ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తుడా అధ్యక్షులుగా అభివృద్ధిలో సంస్థకు రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చారని తెలిపారు. కోర్టు కేసులు చాలా వరకు అధిగమించామని తుడా వీసీ హరికృష్ణ తెలిపారు. మనం మన కర్తవ్యాలను సజావుగా నిర్వర్తించాలని, తుడా ఛైర్మెన్ ను వీసీ హరికృష్ణ జ్ఞాపిక అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తుడా సెక్రటరీ వెంకట నారాయణ, ఎస్ ఈ వరదా రెడ్డి, ఈఈ కృష్ణారెడ్డి, ప్రణాళిక విభాగం జూనియర్ ప్లానింగ్ ఆఫీసర్ వాసుదేవ నాయుడు పాల్గొన్నారు.

**ఏపీ ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో:** ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఎస్పిడిసిఎల్)లో గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయపతా కావిష్కరణ అనంతరం సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన మహనీయుల అడుగు జాడల్లో నడుచుకుంటూ వారి ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాల్సిన అవసరం వుందన్నారు. వినియోగదారులకు సంస్థ ఉద్యోగులు సమిష్టి కృషితో అందించిన అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా సంస్థ ఇటీవల జాతీయస్థాయిలో 'ఎ' గ్రేడ్ రేటింగ్ను అందుకోవడం గొప్ప విషయమన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకటుకున్నాయి. అనంతరం వివిధ ఆటల పోటీల్లో విజేతలకు జ్ఞాపికలను ప్రదానం చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎపిఎస్ పిడిసిఎల్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం రూపొందించిన సర్టిఫికెట్ ఆఫ్ ట్రాన్సఫర్ ఆఫ్ చార్జ్ (సిటిసి), ఎల్ టి మీటర్ మేనేజ్మెంట్ యాప్, వెండార్ యాప్‌లను సిఎండి కె.సంతోష రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రాజెక్ట్స్, ఐటి కె. శివప్రసాద రెడ్డి మాట్లాడుతూ వెబ్సైట్ ద్వారా వెండార్స్ ఆన్లైన్ ఇన్వాయిస్ ను పంపేందుకు వీలుగా వెండార్ యాప్ ను రూపొందించామన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు విఎన్ బాబు, ఎన్ విఎస్ సుబ్బరాజు, చీఫ్ జనరల్ మేనేజర్లు, ఇన్వెన్సిస్ టెక్నాలజీ ప్రతినిధులు పాల్గొన్నారు.

**అత్యుత్తమ్ సేవలకు గుర్తింపు:** సంస్థ పరిధిలో అత్యుత్తమ సేవలందించిన చీఫ్ జనరల్ మేనేజర్లు కె.గురవయ్య, కెఆర్.ఎస్.ధర్మజ్ఞాని, జనరల్ మేనేజర్లు సి. శారద, సి.హెచ్. రామచంద్రరావు, యం.గోపాలకృష్ణ, సూపరింటెండింగ్ ఇంజనీర్లు యం. కృష్ణా రెడ్డి, యం. ఉమాపతి, వి.విజయన్, కంపెనీ సెక్రటరీ బివిఎస్. ప్రకాష్ తోపాటు పలువురు ఉద్యోగులకు సిఎండి కె.సంతోషరావు, డైరెక్టర్లు విఎన్.బాబు, ఎన్‌విఎస్. సుబ్బరాజు, కె. శివప్రసాద రెడ్డి చేతులమీదుగా ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. అలాగే బెస్ట్ సర్కిల్, బెస్ట్ డివిజన్, బెస్ట్ సబ్-డివిజన్, బెస్ట్ సర్కిల్‌లకు జ్ఞాపికలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణా దేవి, డిఎస్ వరకుమార్, వి. సురేష్ కుమార్, డివి. చలపతి, కె.గురవయ్య, పి. అయూబ్ ఖాన్, కె.విజయ కుమార్ రెడ్డి, కెఆర్ ఎస్ ధర్మజ్ఞాని, సిజిఆర్ఎఫ్ చైర్‌పర్సన్ వి. శ్రీనివాస ఆంజనేయ మూర్తి, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ యం. లావణ్య లక్ష్మి, జాయింట్ సెక్రటరీ ఎ.రాధాజయశ్రీ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**వాకర్స్ ఆధ్వర్యంలో:** వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక సాగర్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ హాజరై జాతీయ పథకాన్ని



ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ప్ర తి పౌరుడు దేశంపై భక్తిభావంతో తమ నివా సాలలో జాతీయజెండా ఎగురవేసి జాతీయత ను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ సభ్యులు బాలాజీ నాయుడు, శివారెడ్డి, యోగ వెంకటేష్, కృష్ణంరాజు, చంద్ర, కమలమ్మ పాల్గొన్నారు..

ఈ వార్తకు కంటున్యూ వార్త 26సీటీఆర్08వ ఫైలులో పెట్టాను..గమనించగలరు

**మహిళా వర్సిటీలో:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆద్వర్యంలొ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డి.భారతి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతం ఆలపించి గౌరవ వందనం చేసి మాట్లాడుతూ ఎందరో త్యాగాలతో స్వాతంత్రం లభించిందని విద్యార్థులకు తెలియజేసి వారి త్యాగాలను విద్యార్థులు జీవన శైలిని మార్చుకొని ముందుకెళ్లాలని తెలియజేశారు. సిబ్బంది పనితీరును గురించి ప్రసంసించారు. ఈ సందర్భంగా విద్యార్థిలు దేశభక్తి గేయాలను ఆలపించి యోగ కృత్యాలను ప్రదర్శన చేశారు. నాన్ టీచింగ్ సిబ్బందికి ప్రశంస జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్ రజిని, డీన్ ఆఫ్ సైన్సెస్ ప్రొఫెసర్ సుజాతమ్మ, ప్రిన్సిపాల్ డాక్టర్ గంగా భవాని, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ హెడ్ ప్రొఫెసర్ జి సారా సరోజినీ, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

**శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో:** శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు డాక్టర్ సి భువనేశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేసి ప్రసంగించారు. విద్యార్థినులను భారత రాజ్యాంగ రూపకర్తల, విజ్ఞత వారు నిర్దేశించిన విధానాల మూలంగానే దేశంలో ప్రజాస్వామ్యం పరిడ విల్లుతోందన్నారు. విద్యార్థినులంతా ఓ సరికొత్త ఆశా కిరణాల్లా భవిష్యత్తుకు ముందడుగులు వేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ డా. స్నేహలత, విద్యార్థి సమాఖ్య సభ్యులు డా.జయమ్మ, ఎన్‌సిసి ఇంచార్జ్ నీరజ, ఎన్ఎస్ఎస్ ఇంచార్జ్ డా.శారద, ఎన్‌సిసి విద్యార్థినిలు, ఎన్ఎస్ఎస్ విద్యార్థినిలు అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

**టాస్క్ ఫోర్సు కార్యాలయంలో:** ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సులో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టాస్క్ ఫోర్సు ఎస్పీ శ్రీనివాస్ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేసి మాట్లాడారు. టాస్క్ ఫోర్సు ఏర్పడిన తరువాత ఏడవ గణతంత్ర దినోత్సవం జరుపు కుంటున్నామన్నారు. ఆపరేషనల్ టీమ్స్ ఉత్సాహంగా పని చేస్తూ స్మగ్లర్లను నిరోధిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో ఆపరేషన్లను మరింత పటిష్టంగా చేయడానికి కార్యాచరణ రూపొందిస్తున్నట్లు చెప్పారు. అనంతరం సిబ్బందికి ప్రోత్సాహక పత్రాలను అందజేశారు. డీఎస్పీ మురళీధర్ వందన సమర్పణ చేయగా, సీఐ శ్రీనివాస్ వ్యాఖ్యతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు మురళీధర్, చెంచుబాబు, ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డి, సీఐలు శ్రీనివాసులు, సురేష్ కుమార్, ఆర్ఎస్ఐలు, పరిపాలనా విభాగం అధికారులు పాల్గొన్నారు.

**స్విమ్స్ ఆధ్వర్యంలో:** స్విమ్స్ కళాశాల ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపకులపతి డాక్టర్‌ఆర్‌వి.కుమార్ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం చేసి ప్రసంగించారు. స్వాతంత్ర సంగ్రామంలో ఎందరో మహానుభావులు త్యాగాలను అర్పించి స్వాతంత్రం తీసుకొచ్చారని, వారిని స్మరించుకుంటూ ప్రతి ఒక్కరూ తమ వృత్తి పట్ల నిబద్దతో క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఇటీవల హేమంత్ కుమార్ వారి కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో గుండె, లివర్, కిడ్నీ మొట్టమొదటి టిటిడి సహకారంతో అమర్చి విజయవంతంగా ముగ్గురు ప్రాణాలను నిలబెట్టామని తెలిపారు. ఈ సందర్భంగా స్విమ్స్‌లో విశేష ప్రతిభ కనబరచిన ఫ్యాకల్టీ,



పిజి. రెసిడెంట్ శాశ్వత, అడహాక్ ఉద్యోగులు 45 మందికి శాశ్వత ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందచేశారు. అవయవ దానం మార్పిడిలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ సత్యవతి, మెడికో సోషల్ వర్కర్ యన్.వి.ఎస్ ప్రసాద్‌లకు ప్రశంస పత్రాలు అందజేసి అభినందించారు. ఈకార్యక్రమంలో స్విమ్స్ వైద్యులు, వైద్య మరియు వైద్యేతర సిబ్బంది, వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ఎస్వీ వైద్య కళాశాల:** ఎస్‌వి వైద్య కళాశాలలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ వి వైద్య కళాశాల ప్రిన్సిపల్, చంద్రశేఖరన్ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేసి మాట్లాడారు. దేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారన్నారు. గణతంత్ర దినోత్సవం సంధర్భంగా ఎస్ వి.వైద్య కళాశాల ప్రిన్సిపాల్ శుభాకాంక్షలు తెలిపి వైద్య వృత్తిలో నైపుణ్యత కనబరిచిన వారికి ప్రశంస పత్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు (అడ్మిన్ ), డాక్టర్ సత్యనారాయణ మూర్తి, రుయా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ జి.రవి ప్రభు, ప్రసూతి ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పార్థసారధి రెడ్డి, అన్ని విభాగాల అధిపతులు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు,యు.జి.పి.జి. వైద్య విద్యార్థులు, పారామెడికల్ విద్యార్థులు, వైద్య కళాశాల వైద్య సిబ్బంది, పరిపాలన సిబ్బంది, నాలుగవ తరగతి సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, ఎస్ వి వైద్య కళాశాల పి.ఆర్.ఓ. వీర కిరణ్ పాల్గొన్నారు.

**శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో:** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని స్టేడియంలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య వి.శ్రీకాంత్ రెడ్డి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అయన మట్లాడుతూ వికసిత భారత్ గా ముందుకు సాగుతుందన్నారు.

సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ప్రపంచంలో మూడవ స్థానాన్ని, చంద్రునిపై అన్వేషణలు జరపడంలో నాల్గవ స్థానాన్ని కైవశం చేసుకోవడం గొప్ప ప్రజాస్వామిక బలం అన్నారు. ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన విద్యాసంస్కరణలు, కోర్సులు ,పథకాలు విద్యారంగ పటిష్టతకకు చేస్తున్న కృషిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు,డీన్లు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.












# సంప్రదాయాలను కొనసాగించాలి

**- జల్లికట్టులో ఎలాంటి గాయాలు కాకుండా చూసుకోవాలి**
**- రామిరెడ్డి పల్లెలో జల్లికట్టు వేడుకల ప్రారంభించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ప్రతి సంవత్సరం రిపబ్లిక్ డే సందర్భంగా చంద్రగిరి మండలం రామిరెడ్డి పల్లిలో జల్లికట్టు వేడుకలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా తుడా చైర్మన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి శుక్రవారం జల్లికట్టు వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ సాంప్రదాయాలను ఎప్పుడూ కొనసాగించాలని, అలాగే ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూడా నిర్వాహకులపై ఉందని ఆయన తెలిపారు. రామిరెడ్డిపల్లి తనకు సొంత గ్రామం లాంటిదని, ఇక్కడ ఎలాంటి చిన్న కార్యక్రమం జరిగిన ఇక్కడికి రావడం ఆనవాయితీగా మారిందని తెలిపారు. రామిరెడ్డిపల్లి సర్పంచ్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొటాల పద్మజ, ఇక్కడున్న పార్టీ నాయకులు అందరూ ఎంతో ఆప్తులుగా ఉన్నారని, వీరందరూ జల్లికట్టు ఆహ్వానించడంతో ఇక్కడికి వచ్చి సంబరాలు ప్రారంభించానని తెలిపారు. జల్లికట్టు వేడుకల్లో యువతకు, ఇక్కడికి చూసి ఎందుకు వచ్చినా ప్రతి ఒక్కరికి ఎలాంటి గాయాలు కాకూడదని ఆ భగవంతున్ని వేడుకుంటున్నానన్నారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఈ వేడుకలను ప్రారంభించారు.



**మోహిత్ రెడ్డికి ఘన స్వాగతం:** రామిరెడ్డిపల్లిలో జల్లికట్టు సందర్భంగా వేడుకలు ప్రారంభించేందుకు వచ్చిన తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొటాల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొటాల పద్మజ, పలువురు రామిరెడ్డిపల్లి యువత నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంగళ హారతులు ఇచ్చి సత్కరించారు. జల్లికట్టుకు వచ్చిన ప్రజలకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అభివాదం చేస్తూ ముందుకు సాగారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డివిజన్ పార్టీ అధ్యక్షుడు కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, మట్టి రెడ్డి నవీన్ కుమార్‌రెడ్డి, యువ నాయకుడు కొటాల ప్రసాద్‌రెడ్డి, విద్యార్థి విభాగం అధ్యక్షుడు సూరి, పలువురు నాయకులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని, కొటాల చంద్రశేఖర్ రెడ్డిని తమ భుజాలపై ఎత్తుకొని జల్లికట్టుకు వచ్చిన ప్రజల వద్దకు తీసుకెళ్లారు. భుజాలపై ఉన్న నాయకులు జల్లికట్టుకు వచ్చిన వారికి అభివాదం చేస్తూ ముందుకు సాగారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలని, కొటాల చంద్రశేఖర్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలని జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు యువత నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ తహశీల్దార్‌గా మాధవరాజు




**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండల తహశీల్దార్ మాధవరాజు తమ విధినిర్వహణ లో ఉత్తమ ప్రతిభ కనబరచినందుకు గాను 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పలమనేరు రెవిన్యూ డివిజన్ పరిధి లో ఉత్తమ తహశీల్దార్‌గా అవార్డు ను ఆర్డీఓ మనోజ్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ తాహాశిల్దార్ అవార్డు అందుకున్నారు. తహశీల్దార్ మాధవరాజు ఈ అవార్డు అందుకోవడం పట్ల మండలం లోని పలువురు నాయకులు, గ్రామ రెవిన్యూ అధికారులు, కార్యాలయ సిబ్బంది కలసి అభినందించారు.

## ఉత్తమ సేవ పురస్కారాన్ని అందుకున్న ఎంపీడీవో



ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న గుడిపాల ఎంపీడీవో

గుడిపాల, మేజర్‌న్యూస్: 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల అభివృద్ధి అధికారి రాజశేఖర్ రెడ్డికి ఉత్తమ సేవా పురస్కారం కలెక్టర్ అందజేశారు. రాజశేఖర్ రెడ్డి విధి నిర్వహణలో చేసిన ఉత్తమ సేవలకు ప్రభుత్వం గుర్తించి ఉత్తమ సేవాపురస్కారం అందించినట్లు కలెక్టర్ సగిలి సమ్మోహన్ తెలిపారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని, చారాల, శెట్టిపేట పంచాయితీలలో 75 వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగింది. ఈ కార్య క్రమంలో పాల్గొన్న సర్పంచ్ ఓబుల్ రెడ్డి, మాట్లాడుతూ ఎన్నో త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం భారత దేశానికి వచ్చిందని భారత దేశంలో ఉన్నా బడుగు బలహీన నిరుపేద కుటుంబాల కోసం డాక్టర్ బి.అర్. అంబేద్కర్ రాజ్యాంగ్గని రాసిన మహున బావుడని, స్వేచ్ఛ, స్వాతంత్రం ఇచ్చిన ఘనత ఆయనదే అన్నారు. ఈ కార్యా క్రమంలో చారాల సర్పంచ్ విజయకుమారి, పంచాయతీ కార్యదర్శి లత ,సచివాలయ కార్యదర్శి మోహన్ ,సెరికల్చర్ అసిస్టెంట్ పాపయ్య, ఇంజినీరింగ్ ప్రవళ్ళిక,యమ్మెకే మణిమాల,డిజిటల్ అసిస్టెంట్ నాగరాజు, నాయకులు రవికుమార్, పెద్దన్న, ఉత్తరాది మురళీ ప్రసాద్, వరదన గోవిందయ్య, వసంతపల్లి శంకరప్ప,మాజీ సర్పంచ్ నందకుమార్, సచివాలయం సిబ్బంది,వాలంటీర్లు, గ్రామ పంచాయితి ప్రజలు తదితరుల పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా టీడీపీ



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని చుక్కావారి పల్లిలో కార్యకర్తలను పుంగనూరు నియోజకవర్గ ఇంచార్జి వర్యులు చల్లా రామచంద్రరెడ్డి ఆదేశాల మేరకు చౌడేపల్లి మండలం చుక్కావారి పల్లెకు చెందిన తెలుగుదేశం కార్యకర్తలు శివ మరియు మణీ కుటుంబ సభ్యులు అనారోగ్యం తో ఇబ్బందుల పడుతున్న నేపథ్యంలో పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన మండల పార్టీ అధ్యక్షులు రమేష్ రెడ్డి, ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ కష్టకాలంలో ఉన్న కార్యకర్తలకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా వారికి అన్ని విధాలా అండగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గిరిరాజు, ఆది, జగదీష్ ముని చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఈఏంటిగా గణేష్



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఉన్నటువంటి 108 లో పనిచేస్తున్నటువంటి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిషీయన్ (108) జి.గణేష్ తన విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఉత్తమ అవార్డును నేడు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి ప్రభావతి దేవి ,జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రవికుమార్,జిల్లా మేనేజర్ 108 మోహన్ బాబు చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు.ఈ అవార్డు అందుకున్నందుకు చౌడేపల్లి పి.హేచ్.సి సిబ్బంది గణేష్ ను అభినందించారు.

## ప్రభుత్వ హామీతో ఆనందంలో అంగన్వాడీలు



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** మండల కార్యాల య ఆవరణలో 42 రోజు లుగా కొనసాగిన నిరవధిక సమ్మెను ప్రభుత్వం గుర్తిం చి అంగన్వాడి అక్కచెల్లెమ్మల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హ ర్షం వ్యక్తం చేస్తూ రిపబ్లిక్ డే సందర్భంగా పాఠశాల యందు త్రివర్ణ పత్రకాన్ని ఆవిష్కరించి అవధులు లేని ఆనందంతో ఉన్న అంగన్వాడి ఉద్యోగులు కేకును కట్ చేసి సహచరులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు వాడ రంగరాజు, కార్వేటినగరం సిఐటియు ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి మమత, అంగన్వాడి ఉద్యోగులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆవులకు ఉచిత వైద్య పరీక్షలు



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** మండలంలోని బండకింద పల్లి గ్రామపంచాయతీ, బండకింద పల్లి వద్ద వాటర్ షెడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆవులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి, వైద్య పరీక్షలు చేసి నట్లు మండల ప్రభుత్వ పశువైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ తెలి పారు. వాటర్ షెడ్ ఆధ్వర్యంలో మూగజీవాలకు ఉచిత వైద్య పరీక్షలు చేసి, మందులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఆవులలో, దూడలలో పిడుదుల నివారణ, ఆవులకు చేసే మందుల పిచికారి, మందులు త్రాపడం, పశువులకు గర్భకోశ నివారణ వ్యాధి పరీక్షలు చేయడం, అలాగే ఆవులకు, దూడలకు వ్యాపించే అంటు వ్యాధులను గురించి, వాటి నివారణ చర్యల గురించి వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బండకింద పల్లి వాటర్ షెడ్ చైర్మన్ హరిక్రిష్ణా రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీ కమలాకర్ రెడ్డి, సర్పంచ్ ఎస్.అన్సర్ బాషా, వాటర్ షెడ్ ప్రాజెక్ట్ అధికారిని తేజస్విని, టెక్నికల్ అసిస్టెంట్ రెడ్డి శేఖర్, పశువైద్య సిబ్బంది పునీత్ కుమార్, ఎస్.ఆర్.సంపత్ శాస్త్రి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ కంప్యూటర్ ఆపరేటర్‌గా అజిత్ 2



**ఎస్ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** మండలం తహశీల్దార్ కార్యాలయంలో కంప్యూ టర్ ఆపరేటర్‌గా పని చేసే అజిత్ కు చిత్తూరు జిల్లా ఉత్తమ కంప్యూటర్ ఆపరే టర్‌గా ఎంపికయ్యారు. శక్రవారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా చిత్తూరు జిల్లా కలెక్టర్ సగిలి సన్మోహన్ చేతుల మీదుగా రెవిన్యూ శాఖకు సంబంధించి చిత్తూరు జిల్లా ఉత్తమ కంప్యూటర్ ఆపరేటర్‌గా ప్రశంసా పత్రాన్ని ఎస్ఆర్ పురం కంప్యూటర్ ఆపరేటర్ అజిత్ అందుకున్నారు. తాసిల్దార్ బెన్ను రాజు డిప్యూటీ తాసిల్దార్ లోకనాథ పిళ్లై ఆర్ ఐ ప్రభాకర్ సర్వే మురళీకృష్ణ రెవెన్యూ సిబ్బంది పలువురు అతనిని అభినందించారు.




## ఏడుగురికి ఉత్తమ అవార్డులు

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** మండలంలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన ఏడుగురు ఉద్యోగులు గణతంత్ర వేడుకలలో ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఏవోగా పనిచేస్తున్న రెడ్డెప్పఆచ్చారి, ఏపీవో బాలమురళి, ఉపాధి జేఈ మల్లికార్జున, గానుగచింత పంచాయతీ కార్యదర్శి దశరథ శేఖర్ రెడ్డి, పెద్దగొట్టిగల్లు లైన్ మెన్ లోకేష్, రొంపిచెర్ల 108 డ్రైవర్ రెడ్డెప్ప, బోడిపాటివారిపల్లె ఆశా కార్యకర్త కోమల చిత్తూరులో జరిగిన గణతంత్ర వేడుకలలో జిల్లా కలెక్టర్ షన్మోహన్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డులను అందుకున్నారు. ఉత్తమ అవార్డులు అందుకున్న సిబ్బందిని ఎంపీడీఓ రాజేంద్ర, ట్రాన్స్కో ఏఈ రాంప్రసాద్ రెడ్డి, పీహెచ్ సీ డాక్టర్ దినేష్ కుమార్ నాయక్‌లు అభినందించారు.

## వాడవాడలా రిపబ్లిక్ డే వేడుకలు



**వి.కోట. మేజర్‌న్యూస్:** వి.కోటలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండల పరిధిలోని వాడవాడలా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద యంపిపి కే.యువరాజు ఆధ్వర్యంలోనూ,రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ చిట్టిబాబు ఆధ్వర్యంలోనూ, స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద సి.ఐ లింగప్ప ఆధ్వర్యంలోనూ, గ్రామ పంచాయతి వద్ద, సర్పంచ్ తనయుడు రాష్ట్ర కార్యదర్శి పి.యన్.నాగరాజు ఆధ్వర్యంలో పతాక ఆవిష్కరణలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 26ను అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అమలైన దినోత్సవంగా వివరించారు. విద్యార్థులు జాతీయ గీతాలు ఆలపించారు.స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.

## అమరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి



**కుప్పం, మేజర్ న్యూస్:** దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను అర్పించారని, వారి త్యాగ ఫలితమే మనమీ నాడు స్వేచ్ఛ వాయువులు పిలుస్తున్నామని ఎమ్మెల్సీ సతీమణి శ్రీ మతి దుర్గమ్మ పేర్కొన్నారు.కుప్పం పట్టణంలోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

సూర్య

శనివారం
27 జనవరి 2024



## టీటీడీ పరిపాలనా భవనంలో
# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుపతిలోనే టీటీడీ పరిపాలన భవనంలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి ఈ కార్యక్రమంలో టిటిడి చైర్మన్ భూమున కరుణాకర్ రెడ్డి, ఈవో ఏవి ధర్మారెడ్డి, జేఈవోలు వీరబ్రహ్మం, సదా భార్గవిలు పాల్గొన్నారు. జండా వందనం అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తున్న టిటిడి అధికారులు సిబ్బందికి ఉత్తమ సేవలకు గాను టీటీడీ ఈవో జేఈవో ప్రశంసా పత్రాలు అందజేశారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** మండలంలోని ఎల్ఎన్ కండ్రిగ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మర్ధాల రవిబాబు ముందుగా జెండాకు వందనం సమర్పించి విద్యార్థినీ విద్యార్థులకు 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ సందర్భంగా డాక్టర్ మర్ధాల రవిబాబు మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ స్వతంత్ర రాజ్యాంగం లేదు అయితే ప్రపంచ దేశాలు మెచ్చే విధంగా అతి పెద్ద లిఖిత దృఢ రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించిన గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. అనంతరం అంగన్వాడీ పిల్లలకు ఉచితంగా పలకలు బలపాల పాకెట్లు అందించినారు అనంతరం 75 సంవత్సరాల గణతంత్ర దినోత్సవం మరియు రాజ్యాంగ అమలును తెలియజేస్తూ దేశ నాయకులకు అంబేద్కర్ గారికి జేజేలు కొడుతూ తిరువీధులలో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు మీనా అంగన్వాడి టీచర్ గీత ఆయా చెంగమ్మ పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





**విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో :** విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రేణిగుంట విశ్రాంత ఉద్యో గులు రైల్వే స్టేషన్ ఆవరణలోని మహాత్మా గాంధీ కస్తూరిబా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ ముఖ్య సలహాదారులు సంజీవ రాయప్ప జాతీయ పతక ఆవిష్కరణ చేసి గౌరవ వందనం చేశారు. అనంతరం చాక్లెట్ లు పంచి పెట్టి రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ మెంబర్ అస్సాన్ సాహెబ్,ఆషా స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు,రైల్వే విశ్రాంత ఉద్యోగులు జయంత్ కుమార్, పలువురు పాల్గొన్నారు.



**టీడీపీ ఆధ్వర్యంలో :** మండల తెలుగూ దేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బస్టాండ్ సెంటర్లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి టిడిపి పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా పూల మాల వేసి మిఠాయిలు పంచి ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముని చంద్ర రెడ్డి, పుష్పనాదం సీటు సుబ్రమణ్యం కన్నరెడ్డి కొరియర్ రవి, మేరీ సుధా పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంఎన్ఓ పృథ్వీరాజ్‌కు ఉత్తమ ప్రశంస పత్రం అవార్డు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** స్థానిక రుయా హాస్పిటల్ నందు ఎంఎన్ఓ పనిచేస్తున్న పృథ్వీరాజ్‌కు 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవ ప్రశంస పత్రం అవార్డును రుయా హాస్పిటల్ సూపరెడెంట్ రవి ప్రభు, చేతుల మీ దుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ఎమ్ఓ డాక్టర్ లక్ష్మణ్ నాయక్, హెల్త్ సూపర్వైజర్ కెఆర్. ప్రకాష్ పాల్గొన్నారు.



# శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం ఏర్పాటు చేయడం నా పూర్వజన్మ సుకృతం

### - ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి



కృష్ణదేవరాయలు విగ్రహం భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం, రాజగోపురం వద్ద శ్రీకృష్ణదేవరాయలు కాంస్య విగ్రహా ఏర్పాటు భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు తెలుగువారికి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పారని అలాగే రాజ్యాధినేతగా రాజుగా శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల్లో దాదాపు 80 చెరువులను నిర్మించి రైతులందరి కుటుంబాలలో ఈరోజు సుఖసంతోషాలకు ఉండడానికి కారణమైన శ్రీకృష్ణదేవరాయలు యొక్క విగ్రహాన్ని త్వరలోనే శ్రీకాళహస్తిలో ఏర్పాటు చేయనున్నామని తెలియజేశారు. శ్రీకాళహస్తి తలమానికంగా నిలిచిన శ్రీకృష్ణదేవరాయలు 2010లో గాలిగోపురం కూలినప్పుడు ఇక్కడ ఉన్న రాయలు విగ్రహాన్ని ఏటువంటి ఇబ్బంది కూడా జరగలేదని అంతటి మహాత్ముని విగ్రహం మరలా ఇక్కడ ఏర్పాటు చేయడం నా పూర్వజన్మ సుకృతం అని తెలిపారు. మంచి పనులు చేసే వ్యక్తులకి విమర్శలు చేస్తారని రంగా విగ్రహ ఆవిష్కరణ సందర్భంలో ప్రతిపక్ష నాయకులు అనేక విమర్శలు చేశారని ఇక ఇక్కడ శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం ఏర్పాటు చేసి ఎన్ని విమర్శలు ఎదురుకోవాల్సి వస్తుందని. ఎన్ని విమర్శలు వచ్చినా నియోజకవర్గంలో ఆహ్లాదకరంగా వాతావరణ ఏర్పాటు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి అభివృద్ధి దిశగా ఎక్కడ ఏ కార్యక్రమం చేపట్టిన ప్రతిపక్ష నాయకులు విమర్శలు కురిపించడం సర్వసాధారణ విషయమని, గతంలో గాలిగోపురం కూలినప్పుడు శంకర మఠం వద్ద జరిగిన కార్యక్రమాలు నియోజకవర్గంలో ప్రజలందరికీ తెలుసనని, అవన్నీ మరల ప్రజలకు తెలియజేయవలసిన ఆవశ్యకత ప్రతిపక్ష నాయకులు కల్పిస్తున్నారని తెలియజేశారు. ఇకనైనా ప్రతిపక్ష నాయకులు విమర్శలు మానుకొని కలిసికట్టుగా నియోజకవర్గ అభివృద్ధి దిశగా నియోజకవర్గంలోని అందరూ కలసికట్టుగా ముందుకు పోవాలని ,త్వరలోనే శ్రీకృష్ణదేవరాల విగ్రహావిష్కరణకు అన్ని పార్టీల నాయకులు రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి బాలకృష్ణయ్య, సిరాజ్ భాష, మున్నా, జై శ్యామ్, భాస్కర్ ముదిరాజ్, చింతామణి పాండు, మొగరాల గణేష్, తీగల చిన్న, వేలూరు రమేష్,పటాన్ ఫరీద్, మధు రెడ్డి,భాస్కర్ ముదిరాజ్, పుట్టం రాజా, మనీ, అట్ల రమేష్, పసల కుమార్, గిరి, లక్కమనేని కృష్ణ, రఘు, ఫజల్, చందమామల కోటయ్య, జీ విజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుప్పంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కుప్పం, మేజర్ న్యూస్:** 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్సీ భరత్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో కుప్పం పట్టణంలో జాతీయ జెండా ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కుప్పం మున్సిపాలిటీలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం, మున్సిపాలిటీ కార్యాలయం, గర్ల్స్ హై స్కూల్, ఆర్ పెట్ హై స్కూల్, ఉర్దూ స్కూల్, పరమసంద్రం కేజీబీవీ స్కూల్ లలో గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో భాగంగా అతిరథ మహారధులు పాల్గొని జాతీయ జెండాకు గౌరవ వందనం తెలియజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 26న భారత గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడానికి అంబేద్కర్ అధ్యక్షతన ముసాయిదా కమిటీని ఏర్పాటు చేశారని, రాజ్యాంగాన్ని రూపొందించడానికి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల పాటు సమయం పట్టిందన్నారు. మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం అన్నారు. భారత రాజ్యాంగం రూపకర్తలు, దేశం కోసం త్యాగాలు చేసిన జాతీయ నాయకుల సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



**కుప్పం డిగ్రీ కళాశాలలో :** కుప్పం డిగ్రీ కళాశాలలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిసిఎన్ విద్యా సంస్థల అధినేత బి.సీ నాగరాజ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయాన మాట్లాడుతూ భారత రాజ్యాంగ విలువలను విద్యార్థులు అవగాహన చేసుకుని, ప్రపంచంలోనే దేశాన్ని అగ్రగామిగా నిలపడానికి విద్యార్థులు అంకితభావంతో తమ బాధ్యతలను నిర్వర్తించి, దేశ సేవకు తోడ్పడాలని కోరారు.

### వాడవాడల రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** గణతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రభుత్వేతర వివిధ స్వచ్ఛంద సంస్థల కార్యాలయాలు పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రగిరి తహాశిల్దార్ కార్యాలయంలో తహాశిల్దార్ శిరీష జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అసిస్టెంట్ సబ్ రిజిస్టర్ హబీబుల్లా, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, స్థానిక పోలీస్ స్టేషన్లో సీఐ రాజశేఖర్ జాతీయ జెండాలను ఎగురవేశారు. అలాగే తొండవాడ సమీపంలోని హీరా కళాశాలలో మేనేజర్ అబ్దుల్ ఆజాద్, ప్రిన్సిపాల్ ముబారక్ జాన్, చంద్రగిరి ఆరోగ్య గ్రామీణ శిక్షణ కేంద్రంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శశికళ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## వ్యవసాయ కళాశాలలో గణతంత్ర వేడుకలు



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** వాతావరణంలో మార్పులపై మరిన్ని పరి శోధనలు జరగాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా వ్యవసాయ రంగ శాస్త్రవేత్తలు, వ్యవసాయ విద్యార్థులు ముందుకు సాగాలని శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాల అసోసియేట్ ఇన్ డాక్టర్ జి.ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆ కళాశాల అసోసియేట్ ఇన్ డాక్టర్ జి ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్క రించి, ఎన్.సి.సి క్యాడెట్లు గౌరవ వందనం స్వీకరించారు. డాక్టర్ జి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర భారత దేశంలో అన్ని రంగాలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని, వ్యవసాయ రంగం కూడా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. అయితే ప్రస్తుతం వాతావరణంలో మార్పులు వ్యవసాయ రంగానికి సవాలుగా మారిందన్నారు. ఈ సమస్యను అధిగమించాల్సిన అవసరం ఎంత ఉందని ఆ దిశగా మనం పరిశోధనలు సాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థి వ్యవహారాల అధికారి డాక్టర్ గురివిరెడ్డి, ఎన్ సీసీ అధికారి డాక్టర్ కార్తీక్ రెడ్డి, కళాశాల బోధనేతర సిబ్బంది, వ్యవసాయ కళాశాల పరిపాలన అధికారి బాల సుబ్రమణ్యం పాల్గొన్నారు.

## వేడుకగా గణతంత్ర దినోత్సవం



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా పురస్కరించుకుని ప్రభుత్వ కార్యాలయాలు ప్రైవేటు కళాశాలలో ,పాఠశాలలు మువ్వల జెండా రెపరెపలాడింది. 75వ గణతంత్ర దినోత్సవంను అధికారులు ఘనంగా నిర్వహించారు. పెనుమూరు తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ కళావతి, పోలీస్ స్టేషన్ లో శిక్షణ డిఎస్పి పవన్ కుమార్, గ్రామ సచివాలయాల వద్ద ఆయా పంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు గణతంత్ర వేడుకలను నిర్వహించారు. తొలుత మహాత్మా గాంధీ చిత్ర పటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. జెండా వందన కార్యక్రమం అనంతరం జాతీయ గీతం ను ఆలపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో త్యాగ పురుషులు మహాత్మా గాంధీ, అల్లూరి సీతారామరాజు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్, త్యాగ ఫలమే నేడు గణతంత్ర వేడుకలను జరుపుకుంటున్నామని తెలిపారు. మనకు స్వాతంత్ర దినోత్సవం 1947 సం.న ఆగస్ట్ 15 న వచ్చిందన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.




## ట్రాన్స్కో ఎస్ఈ కృష్ణారెడ్డికి ఉత్తమ సేవా అవార్డు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి చేతులకు మీదుగా ఉత్తమ సేవా ప్రశంసా పత్రాన్ని జిల్లా ట్రాన్స్కో ఎస్. సి ఎం.కృష్ణారెడ్డి అందుకున్నారు. ఈ సందర్భంగా సూపరిండెంట్ ఇంజనీర్ ఎం. కృష్ణారెడ్డి మాట్లాడుతూ తాను వినియోగదారులకు సకాలంలో సేవలు అందిస్తున్నందుకు గుర్తింపుగా తనకు ఈ ప్రశంస పత్రం రావడం చాలా సంతోషంగా ఉందని. ఇది మరింత బాధ్యతను పెంచిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, జిల్లా జాయింట్ కలెక్టర్, శుభం బన్సల్, జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, పాల్గొన్నారు.

## ఎంబీయూలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి మండలం రంగంపేట లోని డాక్టర్ మోహన్ బాబు యూనివర్సిటీలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ నాగరాజ రామారావున్, రిజిస్టర్ సారధి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగరాజు రామారావన్ మాట్లాడుతూ ముందు ఎంతోమంది ప్రాణ త్యాగమే ఈరోజు మన స్వేచ్ఛ స్వాతంత్రానికి నిదర్శనమన్నారు. దేశ నాయకులను ప్రతి విద్యార్థి స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన సూచించారు. స్వాతంత్ర సమరంలో అసువులు బాసిన వారికి విద్యార్థులు అధ్యాపకులు ఘనంగా నివాళులర్పించి, వందేమాతరం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెడ్ ఎఫ్ఎం ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు

**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా రెడ్ ఎఫ్ఎం 93.5 ఆధ్వర్యంలో శుక్రవారం తిరుపతిలోని 6 ముఖ్య కూడలిలో "ఐక్యమత్యం మన గణతంత్రం" అనే అంశంపై వాక్య రచన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఎస్‌విసిటి బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో తిరుపతి ప్రజలు, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణ రెడ్డి, తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, కమిషనర్ హరిత, తిరుపతి మేయర్ శిరీష, రెడ్ ఎఫ్ఎం మేనేజర్ శ్రీధర్, రేడియో జాకీలు హేమంత్, ఆర్ జె సారిక, ఆర్‌జె ఐశ్వర్య, ఆర్ జె సంపత్, యోగి, జయంత్, కుశాంత్, వికాస్, నాగేంద్రబాబు, శివ తదితరులు పాల్గొన్నారు.



## పాడిపేట పంచాయతీ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలం పాడిపేట పంచాయితీ లోనే సచివాలయం ప్రాంగణం నందు గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి ధనముని రెడ్డి ఆధ్వర్యంలో ముందుగా జెండా ఆవిష్కరణ చేసి, పంచాయతీలోని సిబ్బందికి, వాలంటీర్లకు, పారిశుద్ధ్య కార్మికులకు సీట్లు, బట్టలు, చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పేరుమల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఏఈ కి ఉత్తమ పురస్కారం



కలెక్టర్‌తో ఉత్తమ అవార్డును అందుకుంటున్న ఏఈ

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం వెదురుకుప్పం విద్యుత్ శాఖ ఏఈ రామాంజనేయులు జిల్లా కలెక్టర్ చే ఉత్తమ అవార్డును అందుకున్నారు. మండలంలో విద్యుత్ శాఖలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు అతని సేవలను గుర్తించి జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాన్ని, అవార్డును అందజేశారు. దీంతో పలువురు ఏఈ రామాంజనేయులు ను అభినందించారు. ఇదే రీతిలో వెదురుకుప్పం వెలుగు ఏపీఎం కవిత జిల్లా కలెక్టర్ చే ఉత్తమ అవార్డును అందుకున్నారు.

# ప్రతి పౌరుడు దేశాభివృద్ధికి కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్

**చిత్తూరుఅర్బన్ మేజర్‌న్యూస్:** సుదీర్ఘ పోరాటాల తదనంతరం లభించిన స్వాతంత్రం ఎందరో మహనీయుల త్యాగాలకు చిహ్నమని వారు ఎన్నటికీ ప్రతి భారతీయుని మనోభా వాలలో నిలిచి ఉంటారని వారి కృషి ఫలి తంగా లభించిన స్వేచ్ఛ స్వాతంత్రాలకు అను గుణంగా ప్రతి పౌరుడు దేశ అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్ తెలిపారు. శుక్రవారం 75వ భారత గణతం త్ర దినోత్సవ వేడుకలు నగరంలోని స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ విచ్చే శారు. ఇందులో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ జిల్లా ఎస్పితో కలసి పోలీస్ పెరేడ్ ను పరిశీలిం చారు. పెరేడ్ పరిశీలన అనంతరం జిల్లాలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలకు సంబంధించి సాధించిన ప్రగతిని ప్రసంగం రూపంలో చదివి వినిపించారు. కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబం ధించి శకటాల ప్రదర్శన, తదుపరి విద్యా శాఖ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రటమాల నిర్వహణ, ఉత్తమ సేవలం దించిన అధికారులు సిబ్బందికి జిల్లా కలెక్టర్ వారిచే అవార్డుల ప్రధానం, వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు పరిశీలన అనం తరం జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమానికి చిత్తూరు పార్ల మెంట్ సభ్యులు ఎన్. రెడ్డెప్ప,జెడ్ పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ.భీమారావ్, ఎస్పి వై.రిషాంత్ రెడ్డి, జేసి పి.శ్రీనివాసులు, డి ఎఫ్ ఓ చైతన్య కుమార్



రెడ్డి, నగర మేయర్ అముద, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి డా. ఐ.కరుణకుమార్, మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శ్రీనివాస్, డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్, జెడ్పి వైస్ ఛైర్మన్ రమ్య, అడిషనల్ ఎస్పి సుధాకర్, శ్రీ లక్ష్మీ, నాగేశ్వర రావు, జెడ్‌పిసి ఈఓ ప్రభాకర్ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ ప్రసన్న, ఇతర జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజ లు, విద్యార్థులు పాల్గొన్నారు.







# దేశ సమగ్రతను కాపాడుదాం

### విశ్రాంత విద్యాశాఖ అధికారి కొల్లా చిట్టిబాబు

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** నేటి బాలలే రేపటి పౌరులని ప్రతి ఒక్కరూ దేశ సమగ్రతను కాపాడేందుకు కృషి చేయాలని విశ్రాంత



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న విశ్రాంతి విద్యాశాఖ అధికారి కొల్లా చిట్టిబాబు

విద్యాశాఖ అధికారి కొల్లా చిట్టిబాబు పేర్కొన్నారు. శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు చిత్తూరు నగరం నందు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కన్వీనర్ పవన్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కట్టమంచి వివేకానంద విగ్రహం నుండి గాంధీ సర్కిల్ వరకు తిరంగా యాత్రను నిర్వహించారు. ఈ ర్యాలీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్రాంత విద్యాశాఖ అధికారి కొల్లా చిట్టిబాబు విచ్చేశారు. ఇందులో భాగంగా కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. 175 అడుగుల త్రివర్ణ పథకాన్ని 300 మంది విద్యార్థులు చేతబూని పురవీధుల్లో వందేమాతరం భారత్ మాతాకీ జై ఏబీవీపీ జిందాబాద్ అనే నినాదాలతో గాంధీ విగ్రహం వరకు కొనసాగించారు. ఈ యాత్రలో ఏబీవీపీ , ప్రతినిధులు గజేంద్ర, శ్రవంత్ ,మహేష్ ,ఋష్యేంద్ర , గౌతమ్, ఇతర బిజెపి నాయకులు బ్రహ్మానంద రెడ్డి, రామభద్ర , రెడ్డి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# జై భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ఆర్టిసి సర్కిల్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం నందు జై భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయ్, జానపద కళాకారుడు అల్లం మణి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా అల్లం మణి మాట్లాడుతూ ప్రపంచంలో కల్లా భారత రాజ్యాంగం గొప్పదని కొనియాడారు. ఈ రాజ్యాంగం వల్ల భారత దేశంలో ఉన్న బడుగు బలహీన వర్గాల ప్రజలందరికీ రాజ్యాంగంలోని ఫలాలు అన్ని అందిన రోజే అంబేద్కర్ కోరిక నెరవేరుతుందని కొనియాడారు. జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకుడు పులి శ్రీకాంత్ మాట్లాడుతూ ఆనాడు అమృతం కోసం పాలసముద్రాన్ని చిలికి అమృతాన్ని ఏ విధంగా సాధించారో మనకు స్వతంత్రం వచ్చిన తర్వాత ప్రపంచ దేశాల రాజ్యాంగాన్ని వడపోసి అతిపెద్ద రాజ్యాంగాన్ని రూపొందించి అమలుపరిచిన రోజే గణతంత్ర దినోత్సవం. జై భీమ్ ఆర్మీ లీగల్ అడ్వైజర్ పులి పుష్పలత మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం భారతీయులందరూ కలిసి జరుపుకోవాల్సిన పండగని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ ఉద్యోగులు కారుణ్య భాస్కర్



రావు, కాంగ్రెస్ , టీటీడీ ఉద్యోగి ఆనంద్, ఆర్టీసీ ఎంప్లాయ్ శంకరయ్య, ఎం సుందరయ్య, సుబ్రహ్మణ్య, రాష్ట్ర యానాది సంఘాల అధ్యక్షుడు చందమామల కోటయ్య ,మైనార్టీ నాయకులు లాల్ బాషా, అబ్దుల్ కలాం, లాల్ భాష, అను బాయ్, దళితనాయకులు గుడారి మధు,సురేష్ బాబు, కయ్యూరు శివ, పులి నాగరాజు, పులి కస్తూరయ్య, హరినాథ్, శశి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



# ఎందరో మహానుభావుల త్యాగఫలం

**జెండా ఆవిష్కరించిన కమిషనర్ డా. జె అరుణ**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్** :ఎందరో మహానుభావుల త్యాగాలతో భారతదేశానికి స్వాతంత్రం లభించిందని కమిషనర్ డా. జె అరుణ తెలిపారు. శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నగరపాలక కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా నగర కమిషనర్ డా. జె అరుణ జాతీయ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్యాలయ ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహానికి మేయర్ ఎస్ అముద, కమిషనర్ డా. జె అరుణ, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, నగరపాలక అధికారులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ డా. జె అరుణ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించడంలో ఎందరో మహానుభావులు కృషి చేశారని, అనేక దేశాల రాజ్యాంగాలను పరిశీలించి మనకు అనువైన రాజ్యాంగాన్ని రచించడానికి శ్రమించిన వారందరిని స్మరించుకోవాలన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో అధికా రులు ఉద్యోగులు అందరూ బాగా పనిచేస్తున్నారని, రాబోయే రోజుల్లో మరింత బాగా పనిచేసే మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. మేయర్ ఎస్ అముద మా ట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా నేడు మనం స్వేచ్ఛ వాయువులు అనుభవిస్తున్నామని, దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా మేయర్ "తేనెల తేటల మాటలతో దేశభక్తి గేయాన్ని ఆలపించారు.ప్రశంసా పత్రాలు పంపిణీ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరపాలక పరిధిలో ఉత్తమంగా విధులు నిర్వహించిన అధికారు లు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించారు. ఇటీవల పారిశుద్ధ్య కార్మికుల సమ్మె నేపథ్యంలో నగరంలో పారిశుద్ధ్య కార్యక్రమాల్లో పాల్గొని, తమ వంతుగా సహ కారం అందించిన కార్పొరేటర్లు ఉన్నికృష్ణన్, శశికు మార్, వెంకట రమణ, సీప్యాక్ స్వచ్ఛంద సంస్థ తరపున రాంబాబు, ఐహెచ్ఆర్పీసీ తరపున శోభారాణి, సంఘం సభ్యులకు, జర్నలిస్ట్ హేమంత్ కుమార్ లకు ప్రశంస పత్రాలు ఇచ్చి అభినందించారు. విధి నిర్వహణలో అ త్యుత్తమంగా పనిచేసిన అధికారులు ఏసిపీ రామ కృష్ణుడు, పలువురు అధికా రులు, వార్డు కార్యదర్శులు, పిహెచ్ వర్కర్లు, డ్రైవర్లు, మేయర్ సహాయకురాలు మేరీ లకు ప్రశంసా పత్రాలు అందించారు. నగరపాలక కార్యాలయం భవనం పైనున్న జాతీయ జెండాను సహా య కమిషనర్ గోవర్ధన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఈ గోమతి, ఎంహెచ్వో డా. లోకేష్, మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి, సీఎంఎం గోపి, నగరపాలక అధికారులు, ఉద్యోగులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంపీ గురుమూర్తి ఆత్మీయ సమావేశం



**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్**:తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తికి,వరదయ్యపాలెం లో వైసీపీ మండల కన్వీనర్ దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. వరదయ్యపాలెం ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో తిరుపతి ఎంపీ గురుమూర్తి సమావేశం నిర్వహిం చారు.తనకు ప్రజలు కల్పించిన అవకాశం ద్వారా ప్రజల సమస్యలను పార్లమెంట్లో వినిపించి,సమస్యల పరిష్కారం కోసం అందివచ్చిన ప్రతి చిన్న అవకాశంను కూడా సద్వినియోగం చేసుకున్నానన్న తృప్తి తనకు ఉందని తెలిపారు.ప్రజలు తరపున ఈ అవకాశం కల్పించిన తిరుపతి పార్లమెంట్ ప్రజలకు,వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.రానున్న ఎన్నికలలో తనను సత్యవేడు నియోజకవర్గం సమన్వయకర్తగా భాధ్యతలు అప్పగించారని,జగన్ మోహన్ రెడ్డి నిర్ణయంను తాను తూచ పాటించక తప్పదని,అందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు.త్వరలో తిరుపతిలోను, తాడేపల్లిలోను ముఖ్యమంత్రి నేరుగా మాట్లాడే అవకాశం ఉందని,అందుకు జగన్ అభిమానులు సిద్దంగా ఉండాలి అని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మండలం లోని వైసీపీ నాయకులు శాలవాలతో సత్కరించారు.రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్ బాబు,ఎంపీపీ భర్త దామోదర్ రెడ్డి, మండల, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# సేవకు మార్గం సిటీ ఛాంబర్ : ఎమ్మెల్సీ

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్**

సేవకు మార్గంగా తిరుపతి సిటీ ఛాంబర్ నిలిచిందని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం కొనియాడారు. తిరుపతి సిటీ ఛాంబర్ ఆధ్వర్యంలో 1134వ కార్యక్రమాలు పూర్తి కావడంతో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తిరుపతి సబ్ జైల్లో మహాత్మా గాంధీ ఆత్మకథ సత్యంతో నా ప్రయోగాలు పుస్తక పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ సభ్యులు డా.సిపాయి సుబ్రహ్మణ్యం, తిరుపతి బంగారు వర్తక సంఘం అధ్యక్షులు సత్యనారాయణ పాల్గొన్నారు. ఎమ్మెల్సీ డాక్టర్. సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ భారతదేశం సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న స్వాతంత్ర్యం సాధించుకొని, ఆ సంకల్పాన్ని కాపాడుకుంటూ ఏర్పాటు చేసుకొన్న రాజ్యాంగానికి నేటికి 75 సంవత్సరాలు పూర్తి పూర్తయిందన్నారు. ఆ రాజ్యాంగ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు భారతదేశ ఖ్యాతిని ఇనుమడింప చేయాలని కోరారు. సేవ భావంతో సుమారు 1134 కార్యక్రమాలను నిర్వహించిన సంస్థ కేవలం తిరుపతి సిటీ ఛాంబర్ ఒక్కటేనన్నారు. ఈ సందర్భంగా ఆ సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు ఆయుబుఖాన్, షణ్ముగం యాదవ్ లను సభ్యులను అభినందించారు. తిరుపతి బంగారు వర్తక సంఘం అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ఎందులో మహానుభావులు పోరాడి బాధ్యతతో స్వాతంత్రాన్ని తీసుకొచ్చారని వారు ఇచ్చిన ప్రజాస్వామ్యాన్ని లౌకికవాదాన్ని సమగ్రత విలువలను కాపాడుకోవడం మన కర్తవ్యంగా భావించాలన్నారు. సమాజంలో ఇప్పటికీ కొనసాగుతున్న పేదరికం, నిరక్షరాస్యత, సామాజిక అన్యాయాలను నిర్మూలించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం ఖైదీలకు పుస్తకాలు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ సూపరింటెండెంట్ గురుశేఖర్ రెడ్డి, తిరుపతి సిటీ ఛాంబర్ వ్యవస్థాపక అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ ఆయుబుఖాన్, షణ్ముగం యాదవ్, ప్రాజెక్ట్ చైర్మన్లు పి.సి.స్వామి, కరుణానిధి, ప్రొ. స్టాన్లీ జయ కుమార్ పాల్గొన్నారు.

### ఉత్తమ హాస్పిటల్ గా వెంకటరమణ హాస్పిటల్

### కలెక్టర్ నుంచి ప్రశంసపత్రాన్ని అందుకున్న వెంకటరమణ

**తిరుపతి కార్పోరేషన్ మేజర్ న్యూస్ :** ఉత్తమ వైయస్సార్ ఆరోగ్యశ్రీ హాస్పిటల్ గా తిరుపతి నగర పరిధిలోని వెంకటరమణ హార్ట్ అండ్ మెటర్నిటీ హాస్పిటల్ ఎంపికైంది. ఈ మేరకు శుక్రవారం ఫరెడ్ గ్రౌండ్లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి నుంచి వెంకటరమణ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ సి.వెంకటరమణకు ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జెసి శుభం బన్సాల్, ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, వెంకటరమణ హాస్పిటల్ ఎండి ఆర్. నిరుపమ పాల్గొన్నారు.




# మరింత రుచికరంగా అన్నప్రసాదాల తయారీకి చర్యలు

**- అన్నప్రసాద విభాగం పునర్ వ్యవస్థీకరణ.- రెండేళ్ల వరకు నీటి కొరత లేదు.**

**- గణతంత్ర దినోత్సవ ప్రసంగంలో టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డి**



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి దర్శనార్థం దేశం నలుమూలల నుండి విచ్చేసే భక్తులకు మరింత రుచికరంగా, నాణ్యంగా అన్నప్రసాదాలు అందించేందుకు అన్నప్రసాద విభాగాన్ని పునర్ వ్యవస్థీకరించి వృత్తి నైపుణ్యం పెంచేందుకు చర్యలు చేపడుతున్నామని టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డి తెలిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా తిరుమలలోని గోకులం విశ్రాంత గృహంలో ఈవో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆశీస్సులతో గతేడాది డిసెంబరు 6న కురిసిన భారీ వర్షంతో తిరుమలలోని జలాశయాలన్నీ నిండాయని, రానున్న రెండేళ్ల పాటు తిరుమలకు నీటి కొరత ఉండదని తెలిపారు. గత ఆగస్టు నుంచి ఆరు నెలల వ్యవధిలో మెరుగైన వసతి, అన్నప్రసాదాలతోపాటు, రెండు బ్రహ్మోత్సవాలు, వైకుంఠద్వార దర్శనం, తిరుమల ఎస్వీ హైస్కూల్‌లో విద్యప్రమాణాలు పెంపు తదితర ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. టీటీడీ ఉద్యోగులతోపాటు నిఘా, భద్రతాసిబ్బంది, పోలీసులు మరింత అంకితభావంతో పనిచేసి భక్తుల సేవలో పునరంకితం కావాలని, తద్వారా మీ జీవితాలను ధన్యం చేసుకోవాలని కోరారు. టీటీడీ నిర్వహిస్తున్న హిందూ ధార్మిక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని అభినందించారు.

### కుప్పం నారాయణ పాఠశాలలో

### ఘనంగా 75 వ గణతంత్రదినోత్సవ వేడుకలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణంలోని పైబాట నందు గల నారాయణ పాఠశాలలో 75 వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.చిత్తూరు జిల్లా పాఠశాల డిజియం కొండలరావు, ఎజీయం పణీ కుమార్, ఆర్ఐ ప్రసాద్ , ప్రిన్సిపాల్ విజయకుమార్, కాలేజి ఎజియం బాలకృష్ణ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు భారతదేశ అభివృద్ధిలో విద్యార్థుల పాత్ర చాలా ముఖ్యమని తెలియజేసారు.అనంతరం" 100 అడుగుల జాతీయ జెండాతో నారాయణ పాఠశాల నుండి బస్టాండ్ కూడలి మీదుగా గొప్ప ర్యాలి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏ,ఓ.నరేష్, ఎ,డి ప్రదీప్, హై స్కూలు వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మన్, ఇ-చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ గుణ సుందరి, ఇ - కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ కార్తీక, వ్యాయమ ఉపాధ్యాయులు విజయ్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థుల -బృందం ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.



### జీడి నెల్లూరుకు

### పరిశ్రమలు తీసుకొస్తా-డాక్టర్ థామస్

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వెంటనే గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో పరిశ్రమలను తీసుకొచ్చి నిరుద్యోగ సమస్యను తీర్చనున్నట్లు గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ వి ఎం థామస్ తెలిపారు. శుక్రవారం వెదురుకుప్పం మండలంలో జయహో బిసి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఐదు సంవత్సరాలు ఉప ముఖ్యమంత్రి హోదాలో పనిచేసిన నారాయణస్వామి గంగాధర నెల్లూరులో ఒక పరిశ్రమను సైతం తీసుకొని రాలేకపోయారని, నియోజ కవర్గంలో కనీస అవసరాలు సైతం ప్రజలకు అందించలేని స్థితిలో ఉన్నారని ఆయన మండిపడ్డారు. . తాను స్వా ర్థం కోసం రాజకీయాల్లోకి రావడం లేదని, ప్రజలకు సేవ చేయాలన్న తపనతో రాజకీయాల్లోకి వచ్చానని తెలియజేశారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం బీసీలను అణగదొక్కేసారని, వారికి ఉన్న రిజర్వేషన్ సైతం తగ్గించారని ఆయన అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బీసీల కు సముచిత స్థానం లభించి ందని, అటువంటి వి ధానాలు కొనసాగాలంటే రాష్ట్రంలో తెలుగుదేశం ప్ర భుత్వాన్ని ఆదరించాలని ఆయన కోరారు. తెలుగుదేశం పార్టీ ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ గురుసాల కిషన్ .చంద్, క్లస్టర్ ఇంచార్జ మోహన మురళి, బీసీ నాయకులు, తెలుగుదేశం పార్టీ ఆరు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 75 వ గణతంత్రం దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు జి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి జాతీయ పథకాన్ని ఎగురవేసి జాతిపిత గాంధీకి నివాళులార్పించారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు, జనసేన పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం జనసేన పార్టీ నియోజకవర్గం కేంద్ర పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఇంఛార్జి వినుత కోటా ఆవిష్కరించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి నియంత పాలన సాగుతుందని, నిజమైన రాజ్యాంగ విలువలు, చట్టాలు అమలు కావాలంటే పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్ర ప్రదే శ్‌లో ఉమ్మడి ప్రభుత్వం తో మాత్రమే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు, నాయకులు, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

### ఐరాల ఎస్ ఐ వెంకటేశ్వర్లు కు ఉత్తమ అవార్డు

**ఐరాల , (మేజర్ న్యూస్)** 75వ భారత గణతంత్ర సంధర్భంగా చిత్తూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు చిత్తూరు జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ సగిలి, చిత్తూరుజిల్లా ఎస్పీ రాశాంత్ రెడ్డి, చేతులు మీదగా శుక్రవారం ఐరాల ఎస్ ఐ వెంకటేశ్వర్లు ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా ఎస్ ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పోలీసు శాఖలో తా ను చేసిన సేవలు గుర్తించి తనకు ఉత్తమ అవార్డు అందజేసిన చిత్తూరు జిల్లా కలెక్టర్ వారికి,చిత్తూరు జిల్లా ఎస్పీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

# ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు

## తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు పులివర్తి నాని



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా టిడిపి అధ్యక్షులు పులివర్తి నాని, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని, పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలను అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో ఆర్థిక పరిపుష్టిని సాధించలేక అప్పులు చేస్తూ ప్రతి ఒక్కరిపై అప్పుల భారాన్ని మోపారని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు పులివర్తి నాని తెలిపారు. శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాని , రాష్ట్ర పార్టీ కార్యదర్శి వెంకీటీల సురేంద్ర కుమార్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి అశోక్ తదితరులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గడిచిన ఐదు సంవత్సరముల వైసిపి అసమర్థత చేతకాని పరిపాలన వలన కుంటుబడి వెనక్కు వెళ్లిందని రాష్ట్ర ప్రజలు మేధావులు అందరూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పైన వ్యతిరేక భావనతో వచ్చే ఎన్నికలలో వైసిపి పార్టీని ఓడించాలని ప్రజలందరూ నిర్ణయం తీసుకొని సిద్ధంగా ఉన్నారని సంపద సృష్టించడం చేతకాక రాష్ట్రాన్ని రాష్ట్ర ప్రజలను తాకట్టు పెట్టి రోజు రిజర్వ్ బ్యాంకు వద్ద ఆదాయానికి మించి అప్పులు చేసుకుంటూ ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేసి రోజు అప్పు పుట్టనిదే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వ యొక్క అసమర్థత పరిపాలనకు నిదర్శనం ఉండగా అధికారం అడ్డుపెట్టుకుని ప్రజా సంపద ప్రకృతి సంపద అయినటువంటి ఇసుక, మైనింగ్, మట్టి, బె రైటీస్, తదితర ప్రజల సంపదను కొల్లగొట్టి అక్రమంగా కోట్ల రూపాయల దోచుకున్నాడు, అక్రమ కల్తీ మద్యం తయారు చేసి ముఖ్యమంత్రి ఆయన అనుచరులు వ్యాపారులుగా రవాణా దారులుగా షాపులో యజమానులుగా అవతారాలు ఎత్తి ప్రజల బలహీనతను అడ్డుపెట్టుకొని భారీగా ధరలు పెంచి ప్రజల రక్తాన్ని పీల్చి అక్రమంగా కొన్ని వేల కోట్లు తన సొంత ఖజానాల్లోకి మళ్లించి అలా అక్రమంగా సంపాదించిన డబ్బునంత లండన్ తదితర విదేశాల లో ఆస్తులు కొంటూ అక్కడ దాచుకుంటూ అవినీతి సంపాదనలో కూరుకుపోయిన వైసీపీ నాయకులు అవినీతి అధికారులు జైలుకు వెళ్లడం ఖాయమని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర మొదలియార్ సంఘం అధ్యక్షులు త్యాగరాజన్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

**శాంతిపురం మేజర్ న్యూస్:** మండలం అంతటా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు ప్రైవేటు పాఠశాలల్లో 75 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పలువురు స్వాతంత్ర సమరయోధుల చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ జెండాను ఎగరవేశారు. రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్ నందు శుక్రవారం ఉదయం సబ్ ఇన్స్పెక్టర్ వి సుమన్ తన సిబ్బందితో 75 వ గణతంత్ర వేడుకలు జరుపుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న గణేష్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పిల్లలకు చాక్లెట్లను పంచిపెట్టారు. మండలంలోని అన్ని సచివాలయ పరిధిలో సచివాలయ సిబ్బందితో కలిసి గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సచివాలయ ప్రాంగణాన్ని అందంగా ముస్తాబు చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి, జడ్పిటిసి శ్రీనివాసులు, ఎంపీడీవో హేమమాలిని శాంతిపురం మండల మెడికల్ ఆఫీసర్ లు డాక్టర్ వంశీ డాక్టర్ ప్రసాద్ డాక్టర్ శివకుమారి పలువురు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## గణతంత్రదినోత్సవ వేడుకలు

**బంగారు పాల్యం . మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజవర్గం బంగారుపాలెం మండల ప్రభుత్వ కార్యాలయాల్లో 75 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో ఆఫీసు ఆవరణలో కార్యక్రమంలో పాల్గొన్న పూతలపట్టు ఎమ్మెల్యే అ%శ్రీ%భ్యర్థి ఎక్స్ ఎమ్మెల్యే సునీల్ కుమార్ చిత్తూరు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రామచంద్ర రెడ్డి. ఎంపీపీ అమరావతి జడ్పిటిసి సోమశేఖర్. చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు శరత్ రెడ్డి. శుక్రవారం ఉదయం 9 గంటలకు జెండా ఎగురవేసి పూజ కార్యక్రమాలు నిర్వహించి గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్ నందు సిఐ నాగరాజురావు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జెండా ఎగురవేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల తాసిల్దార్ కార్యాలయం, ప్రభుత్వ పాఠశాల,ప్రభుత్వ హాస్పిటల్,గురుకుల పాఠశాలలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆగస్టు 15వ తేదీ స్వతంత్ర దినోత్సవం జరుపుచుండగా, పూర్తి స్వతంత్రం1950 వ సంవత్సరం జనవరి 26 వ తేదీ రావడంతో బానిస బ్రతుకులు వీడి పూర్తి స్వతంత్రం రావడంతో మనందరం ఈరోజు ఎంతో ఆనందంగా ఉన్నామనిఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్ తెలిపారు.సిఐ నాగరాజురావు మాట్లాడుతూ, స్వతంత్ర పరిపాలన రావడంతో 75 సంవత్సరాలుగా మనం ఎంతో ఆనందంగా ఉన్నామని స్వతంత్ర పోరాటం కోసం అహర్నిశలు కష్టపడి ప్రాణాలకు త్యాగం చేసిన గాంధీజీ, నెహ్రూ,సుభాష్ చంద్రబోస్,డాక్టర్ లాల్ బహుదూర్ శాస్త్రి,డాక్టర్ రాజేంద్రప్రసాద్, సర్దార్ వల్లభాయ్ పటేల్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, లాలా లజపతిరాయ్, వీరికి ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఐరాల మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఐరాల, మేజర్ న్యూస్:** 75 వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలులో భాగంగా శుక్రవారం ఐరాల మండలంలోని కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి కార్యనిర్వహణాధికారి వారి పరిపాలనభవనం వద్ద ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్,ఎ. మోహ రెడ్డి,ఆలయ ఈవో ఎ వెంకటేశులు ఐరాల పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ వెంకటేశ్వర్లు,తహిసీల్దార్ పి.సుశీల,ఐరాల మండల అభివృద్ధి అధికారి వారి కార్యాలయం లో ఎం. పి. పి మోహన్ ,పశు వైద్య శాఖలో డాక్టర్



పద్మావతి,ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ అఫిసర్,ప్రభుత్వ కళాశాలల, ప్రవేటు కళాశాలలు,ప్రిన్సిపాల్ లు, పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు చేతులు మీదుగా జాతీయ జండా ను ఆవిష్కరించి మిఠాయిలు పంచి గణతంత్ర వేడుకకు జి ఘంగంగా జరుపుకున్నారు. అనంతరం గణతంత్ర దినోత్సవం గురించి ప్రసంగించారు. ఈకార్యక్రమంలో పలు శాఖ అధికార్లు, ఉపాధ్యాయులు,విద్యార్థి ని విద్యార్థులు పాల్గొన్నారు.

# అమర వీరుల త్యాగాలు చిరస్మరణీయం

చిత్తూరు, అర్బన్ మేజర్ న్యూస్: దేశ స్వతంత్రం కోసం పోరాడి నఅమర వీరుల త్యాగఫలమే మన దేశానికి సంపూర్ణ స్వాతంత్రం సిద్ధించిందని జిల్లా ఇంటర్మీడియట్ గుత్తి విద్య అధికారి మౌలా పేర్కొన్నారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ కళాశాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మన దేశానికి 1947 ఆగస్టు 15 స్వాతంత్రం లభించిన పూర్తి స్వాతంత్రం 1950 జనవరి 26న సిద్ధించిందని బ్రిటిష్ పాలకులను పూర్తిగా పారదోలి, మహనీయులు రాజ్యాంగాన్ని సృష్టించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేటి యువతకు ఆదర్శనీయులని అన్నారు. ప్రతి ఒక్కరు దేశం కోసం పోరాడిన సమర వీరుల అడుగుజాడల్లో వారిని స్ఫూర్తిగా తీసుకొని దేశ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలను అందించాలన్నారు. దేశం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ప్రపంచ దేశాలలో భారతదేశం అభివృద్ధి పథంలోకి ముందుకు దూసుకుపోనని అందుకు పాలకులే కాకుండా పరులు సైతం నడుం బిగించాల్సిన సమయం ఆసన్నమైందని ఈ సందర్భంగా మౌలా పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## వాడవాడల గణతంత్ర దినోత్సవం వేడుకలు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం వెదురుకుప్పం మండలంలో వాడవాడలా గణతంత్ర దినోత్సవపు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వెదురుకుప్పం తహసిల్దారు కార్యాలయం ఎదుట తహసిల్దారు లక్ష్మీనారాయణ, ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఎంపీడీవో ప్రేమ్ రాజ్ కుమార్, పోలీస్ స్టేషన్ ఎదుట రమేష్ బాబు, డిగ్రీ కళాశాల ఎదుట ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నపూర్ణ శారద, ఎంఈఓ కార్యాలయం ఎదుట ఎంఈఓ దామోదరం, పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు జెండాలు ఎగరవేసి జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టి దేశభక్తి గీతాలను విద్యార్థుల చేత ఆలపింపజేశారు